ANDHRA JYOTI VIJAYAWADA. Regd No. H. 143

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 14219 14743

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	4-88	5-00
మూడు మాసాలకి	14-50	16-50
ఆరు మాసాలకు	29-00	33-00
సంవత్సరానికి	58-00	66-00

సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి" పో. బా. నెం. 712 – విజయవాడ – 1.

సంపుటి 14
సంచిక 99

విజయవాడ, అక్టోబర్ 10, 1973 బుధవారం

4 పేజీలు
16 పైసలు

ఎలెక్ట్రో స్టాట్

మీ విలువైన కాలాన్ని, డబ్బును వృథాచేయకండి! తక్కువ ఖర్చులో అతిస్వల్ప వ్యవధిలో మీ దస్తావేజులు, రసీదులు సర్టిఫికేట్లు, రిజిస్టర్ డాక్యుమెంట్లు, ఇంపోర్టు లైసెన్సులు లేక ఏ ఇతర పత్రాలనైనా కాపీలు కావలసిన ఏ సైజులో, ఎన్ని కాపీలు కావలసినా ఏ నిముషాలలో అయినా అతి తక్కువ తయారుచేసి ఇవ్వగలము. ఈ విధంగా తయారుచేసిన కాపీలు గుర్తింపు సంతకాలు అవసరంలేదు.

ఫోటో ఫ్రెండ్, ఎలెక్ట్రోస్టాట్ సర్వీసింగ్ సెంటర్,
8-1-428 రాష్ట్రపతిరోడ్, బకింగ్‌హామ్‌పేట్, ఫోన్ నెం. 77293

సినాయ్‌లో ఇజ్రాయెల్ స్థావరాల నిర్మూలన: ఈజిప్టు ప్రకటన

రాష్ట్రంలో బూ సంస్కరణల చట్టానికి సవరణలు

నవంబరులో ఏర్పడే ప్రజాప్రభుత్వం తీసుకొననున్న తొలివర్గ కాగలదట

హైదరాబాద్, అక్టోబర్ 9— రాష్ట్రంలో నవంబరులో ఏర్పడే కొత్త ప్రజాప్రభుత్వం తీసుకొనున్న తొలివర్గ బూ సంస్కరణల చట్టానికి సవరణ తీసుకురావడం కాగలదు.

కొన్ని వారంరోజుల్లో ఈ చట్టానికి ఈ ఏడాది జనవరిలో రాష్ట్రపతి ఆమోదముద్ర లభించింది. దీనికి రాష్ట్రపతి ఆమోదముద్ర లభించిన పక్షం రోజులలోగానే అప్పటి శ్రీ పి.వి. నరసింహారావు మంత్రివర్గం రాజీనామా చేసినందువల్ల, కేంద్రం సూచించిన సవరణలను అమలుజరపలేకపోవడం జరిగింది.

జనవరి 18 న రాత్రంతా రాష్ట్రపతి పాలన రావడంతో కొనసాగిన అధికారాన్నీ రాష్ట్రపతి స్వీకరించాడు. అయితే కేంద్రం సవరణలను రాష్ట్రపతి తన్నిద్వారా అమలు పరచేయడమే. ఆ పద్ధతిలో రావున్న ప్రజాప్రభుత్వానికే విడిచిపెట్టింది.

పరిశీలనా చట్టం అమలులో జాప్యం ఇప్పటివరకు ఏర్పడింది. ఈ జాప్యమే త్వరలో ప్రజాప్రభుత్వం పునరుద్ధరింపబడాలన్న వాదనకు ప్రధాన కారణమైంది.

ప్రైవేటు ఇరిగేషన్ పంపులు పెగల సాధారణ పరిమితిని మించినట్లయితే 25 శాతం అదనపు పన్ను, రెండు సంవత్సరాలు సంవత్సరానికి 18 ఎకరాల మాగాణితో సమంగా వున్న దేవదాయ భూములు లిస్టులోని క్లాస్ 5(1) ని సవరించాలని కేంద్రం సూచించింది.

కొన్నిరోజుల తేడాకు నిర్ణయించిన గరిష్ఠ పరిమితి 30 ఎకరాలనుంచి 27 కు తగ్గించడం కూడా సవరణలో ఒకటి.

దుర్విధ ప్రాంతాలను ప్రకటించేముందు కేంద్రానికి తెలియపరచాలన్నది కేంద్రం సూచించిన మరొక సవరణ.

లోకం తీరు

"కట్నంతోపాటు అబ్బాయి కాలేజి సీటుకి మనం కట్టిన అయిదువేలు డొనేషన్‌కూడా కలిపి ఇస్తేనే సంబంధానికి ఒప్పుకుంటామని రాయండి."

నేడే శ్రీ స్వర్ణసింగ్ న్యూఢిల్లీ రాక

న్యూఢిల్లీ, అక్టోబర్ 9— ఇండియా విదేశాంగ శాఖ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ బల్గేరియా పర్యటన అనంతరం న్యూయార్క్ నుంచి రేపు ఉదయం న్యూఢిల్లీ వస్తారు.

అమెరికాలో శ్రీ సింగ్ ఇండో-అమెరికన్ సంబంధాలపై హెన్రీ కిసింజర్‌తో చర్చలు జరిపారు.

పాకిస్తాన్ మంత్రి అజీజ్ అహమ్మద్‌తో కూడ ఆయన కొద్దిసేపు చర్చలు జరిపారు.

పోర్టుసయీద్‌పై టెల్‌అవీవ్ దాడులవల్ల జననష్టం: క్వాంటారా కయిరో కైవసం

కయిరో, అక్టోబర్ 9— పోర్ట్‌సయీద్ రేవు పట్టణంపై ఇజ్రాయెలీ విమాన దళాలు బాంబింగ్ జరిపి, జననష్టం కల్గించినదృష్ట్యా, ఇజ్రాయెలీ పట్టణాలపై ప్రతీకారంగా తాము విమానదాడులకు దిగవలసి రావచ్చునని ఈజిప్టు నేడు హెచ్చరించింది.

ఈరోజున సినాయ్ ద్వీపకల్పంలో 15 కిలోమీటర్ల లోపలికి ఈజిప్షియన్ సేనలు చొచ్చుకువెళ్ళి, మొత్తం ఇజ్రాయెలీ స్థావరాలను తుడిచిపెట్టినట్టు ఈజిప్షియన్ ఉన్నత సైనికాధికార వర్గం ప్రకటించింది. ఇజ్రాయెలీ సేనలు చెల్లాచెదరై పోయాయని, వందలాదిమంది సైనికులు ఖైదీలుగా చిక్కారని ఆ ప్రకటనలో వుంది.

మన దళాలు మొత్తం యుద్ధరంగంలో పుంజుకుంటున్నాయి. సినాయ్‌లో ఈ దశం యుద్ధంలో పాల్గొనేందుకై ఈజిప్టుకు చేరుకున్నదని అల్జీరియా ప్రకటించింది.

1967 లో ఆక్రమించుకున్న అరబ్ భూభాగం నుంచి ఇజ్రాయెలీలను తరిమికొట్టేంతవరకు యుద్ధ విరమణను ఆమోదించడం కాని, కనీసం ఆ సమస్య గురించి చర్చించడం కాని ఈజిప్టు విరాకరిస్తున్నదని ప్రెసిడెంట్ సాదాత్ స్నేహితుడు ఇహ్సాన్ ఇదాస్ కయిరో పత్రిక ఆర్ అహ్రామ్‌లో వ్రాసిన సంపాదకీయంలో తెలిపారు.

ఈజిప్షియన్‌లు నిర్మించిన బ్రిడ్జిలను తమ విమాన దళాలు కూలగొట్టాయని ఇజ్రాయెల్ చేసిన ప్రకటనను ఈజిప్టు ఖండించింది.

సూడాన్ సేనల పయనం

ఖార్టూమ్, అక్టోబర్ 9— పశ్చిమాసియా యుద్ధంలో పాల్గొనేందుకు సూడాన్ సైన్యం నిన్న ప్రయాణమైనట్లు వెల్లడించింది.

ఈ విషయం సూడాన్ ప్రెసిడెంట్ గిఫార్ నుమెరీ నిన్న రాత్రి ప్రకటించారు.

"ఈ పరిస్థితులలో మనం జోక్యానికి దురాక్రమణను ప్రతిఘటించడం తప్ప మరొక మార్గంలేదు గొప్ప ప్రదర్శనగా, హుందాగా వ్యవహరించారి" అని అన్నారు.

ఇజ్రాయెలీ యుద్ధ ఖైదీల సంఖ్య పెరుగుదల

ఇజ్రాయెలీ యుద్ధ ఖైదీల సంఖ్య బాగా పెరుగుతున్నదని ఈజిప్షియన్ సైనికాధికారి ఒకరు ప్రకటించారు.

ఇజ్రాయెల్ ప్రకటన

తమ ఏడాతిదళాలు, విమాన దళాలు ఉత్తర యుద్ధరంగంలో అయిదు సరియైన విమాన స్థావరాలపై ఎదురుదెబ్బతీసి, దాని నష్టాలు కలిగించినట్టు ఇజ్రాయెలీ నిన్నరాత్రి ప్రకటించింది.

ఇది యిలా వుండగా, గోలాన్ హైట్స్ మధ్యరంగంలో సమస్థావరాలపై దాడులకు వచ్చిన ఇజ్రాయెలీ విమానాలను సిరియన్ సేనలు దెబ్బతీసినట్లు సిరియా ప్రకటించింది.

పోర్టు సయీద్‌పై దాడి

ఇజ్రాయెలీ జెట్ విమానాలు ఈజిప్షియన్ రేవు ఎఱ్ఱసముద్ర పోర్టు సయీద్‌లో ప్రధాన కేంద్రంపై దాడులు జరిపాయని, ఈజిప్షియన్‌లు తూర్పు కంటారా అనే ప్రధానమైన సూయెజ్ కాలువ ప్రాంతపు పట్టణాన్ని స్వాధీనపరచుకున్నారని ఈజిప్టు సైనికాధికారులు ప్రకటించారు.

పోర్ట్‌సయీద్‌పై దాడిలో పట్టణపు కాలను ఇజ్రాయెల్ అమలుపరిచినట్టు ఈజిప్టు హెచ్చరించింది.

ఇజ్రాయెలీ దాడివల్ల పోర్ట్‌సయీద్‌లో పెక్కు విస్ఫోటనాలు అగ్నిజ్వాలలు పుట్టాయి, కొంతమంది పౌరులు మరణించారో, గాయపడ్డారో కావడమో జరిగింది.

బలాయం వద్ద పెట్రోల్ గనులకు నిప్పు

ఇజ్రాయెలీలకు "ఈజిప్షియన్ పెట్రోలియం" దక్కకుండా పోందేందుకుగాను ఈజిప్షియన్‌లు బలాయం అనేచోట వున్న సూయెజ్ కాలవంది పెట్రోలియం గనులకు నిప్పు అంటించారు.

సూయెజ్ సింధుశాఖ ప్రాంతంలో భారీ యుద్ధం సంభవించగా, మందు పాతరలను తుడిచిపెట్టగల ఒక ఈజిప్షియన్ మైన్ స్వీపర్‌ను ముంచివేసినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది.

పశ్చిమాసియా పరిస్థితిపై భద్రతా సంఘం సమావేశం వాయిదా

యుద్ధం ప్రారంభానికి ముందున్న స్థావరాలకు సైనికులను ఉపసంహరించాలన్న అమెరికా సూచనకు రష్యా, చైనా వ్యతిరేకత

న్యూయార్క్, అక్టోబర్ 9— పశ్చిమాసియా సమస్యపై సమితి భద్రతాసంఘంలో నేడు ప్రారంభమైన చర్చను 87 నిముషాల తరువాత ఏ నిర్ణయం లేకుండానే వాయిదావేశారు.

భారత కాలమానం ప్రకారం నేటి తెల్లవారుజామున మూడున్నరగంటలకు ప్రారంభమైన భద్రతాసంఘం సమావేశం 87 నిముషాల తరువాత వాయిదాపడింది.

15 మంది సభ్యుల సంఘ సంప్రతింపులు జరిగిన తరువాత సమావేశం తిరిగి ఎప్పుడు జరిగేది ప్రకటిస్తారు.

ప్రస్తుత యుద్ధంలో ఈజిప్టు, సిరియా, ఇజ్రాయెల్ తమ సేనలను యుద్ధం ప్రారంభం కాక ముందు వున్న స్థావరాలకు ఉపసంహరించుకోవాలని అమెరికా సూచించగా దీనికి సోవియట్ యూనియన్, చైనా వ్యతిరేకించినవి.

అమెరికా ప్రతిపాదనను ఈజిప్టు బహిరంగా తిరస్కరించింది.

నేటి సమావేశంలో విశేషం అల్జీరియా అమెరికా, సోవియట్ యూనియన్, చైనా ఎవరి అభిప్రాయాలను వారు నిర్మొహమాటంగా చెప్పడం.

ఈజిప్టు విదేశాంగ మంత్రి మహమ్మద్ ఎల్ బారాయ్ అరోరా ఆవ లేదీ యుద్ధ ప్రశ్నలనుకు దారితీసిన సంఘటనలను వివరించాడు.

యుద్ధం ప్రారంభంకావడానికి ముందు వున్న స్థావరాలకు ఈజిప్టు, సిరియా సైన్యాలను ఉపసంహరించుకునే సమస్యేలేదని ఆయన ప్రకటించాడు. ఇలా ఉపసంహరించుకొనవలసిందిగా కోరడమంటే మా దేశంలో కొంతభాగాన్ని దురాక్రమణదారుకి అప్పగించమని అర్థమవుతుంది. ఈ మాటను అంగీకరించేదిగాని, దీనికి జవాబు ఇవ్వవలసిన అవసరం లేదని ఆయన పేర్కొన్నాడు.

ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి అబా ఇబన్, ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించిందన్న జాయన్ అభియోగాన్ని సమర్థించుకోవడం మినహా సమర్థించలేదు.

సోవియట్ యూనియన్, చైనా ఈజిప్టు, సిరియాలకు పూర్తి మద్దతు ప్రకటించినవి. ఇజ్రాయెల్ దురాక్రమణదారుగా చిత్రించినవి.

భద్రతా సంఘం తీర్మానం చేయాలన్నా ఇజ్రాయెల్ యుద్ధం దురాక్రమణ చర్యలను ఖండించాలని, ఆరబ్ ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ సేనలు ఉపసంహరించాలని చైనా ప్రకటించి వాదించాడు.

సమావేశం ప్రారంభంలో సూయెజ్ కాలవ ప్రాంతంలో సమితి పరిశీలకులను కలుసుకోకుండా అడ్డుకోవడం ఈజిప్టు చేసిన పక్షపాతి అనోచితంగా సమితి కార్యదర్శి వాల్డెమ్ భద్రతా సంఘాన్ని కోరాడు.

అమెరికా ప్రతిపాదన

భద్రతా సంఘం సమావేశంలో శనివారంనాడు యుద్ధం ప్రారంభంకావడానికి ముందున్న స్థావరాలకు సైనికులను ఉపసంహరించాలన్న అమెరికా సూచనకు రష్యా, చైనా వ్యతిరేకత

ఉత్తర ఆంధ్ర కోస్తాలో తుఫాను సూచన

విశాఖపట్నం, అక్టోబర్ 9— [illegible] బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం [illegible] గంటకు 10 కిలోమీటర్ల వేగంతో కేంద్రీకృతమవుతూ అల్పపీడనంగా మారి తీవ్రమైన వాయువ్య దిక్కుగా కదులు. ఈ నెల 11వ తేదీనాటికి ఉత్తర ఆంధ్ర కోస్తాకు దాటగలదని తెలుస్తున్నది.

ఈ పరిణామాన్ని నేడిక్కడి వాతావరణ పరిశోధన కేంద్రం సమీపంలోనే ఇలా చెప్పింది పేర్కొన్నారు.

ఈ తుఫాన్ వల్ల కృష్ణా తూర్పు గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో 11 వ తేదీ ఉదయం నాటి వర్షాలు పురిలుకున్నవి.

ఆంధ్ర కోస్తా తీరాన 75 కిలోమీటర్ల వేగంతో గాలులు కూడా వస్తాయి.

చేనేత వస్త్రాల ఎగుమతులపై విధించిన శుల్కమేసినవారికి మూడు రకాల శుల్కాలు తగ్గించి వస్త్రాలకి కేంద్ర ప్రభుత్వం పన్ను యించినట్లు తిరువేంద్రం వార్త.

యుద్ధంవల్ల పెట్రోల్ ధర పెరిగే అవకాశం

గౌహతి సభలో ప్రధాని ఇందిర వివరణ

గౌహతి, అక్టోబర్ 9— పశ్చిమ ఆసియాలో ప్రస్తుతం కొనసాగుతున్న యుద్ధం ప్రభావం ఇండియామీద కూడా వుండబట్టి సం. ప్రధాని ఇందిర నేడు దేశ ప్రజలను హెచ్చరించారు.

అసోం పేడిక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ అలా అన్నారు.

దేశంలో పెట్రోలియం ధర ఇప్పటికే పెరుగుతూ వున్నవని. ఈ యుద్ధంవల్ల మరింగా పెరిగే అవకాశాలు కలవని అమె వివరించారు.

పార్లమెంటు ఉపన్నికల సందర్భంగా తమ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుపర్చడానికి అవసరాలైన నిధులను సమకూర్చడానికి ఇందిరా గాంధీ వివరిస్తూ ఎన్నికలు గురించి వివరిస్తూ పశ్చిమాసియా గురించి ప్రస్తావించారు.

బంగ్లాదేశ్‌లో స్వాతంత్ర్య సమరం, అనుసరించవలసిన ఇండియాకు శరణార్థులరాక. కొంది నెలల క్రితంవరకు దేశంలో వివిధ ప్రాంతాలలో దుర్భిక్షం ఏర్పడడం దేశాభివృద్ధికి దెబ్బతీసినవని అమె వివరించారు.

అయితే, ఇటీవల వర్షాలు పుష్కలంగా పడడంతో మొదటి ఎండ బాధలేదనే అవకాశాలు కలవని, వచ్చే సంవత్సరం ఆశాజనకంగా వుంటుందని అన్నారు.

విద్యుత్ రంగంలో వ్యాపారాన్ని స్వాధీనం చేసుకొనే సమస్యను రాష్ట్రాల ముఖ్యమంత్రులకు వివరించేందుకు ఎ. ఐ. సి. సి. చేసిన తీర్మానం గురించి మాట్లాడుతూ ధాన్యం కొన్ని రాష్ట్రాలలో మాత్రమే వంటే వంటకమక అలా చేయవలసి వచ్చిందని వ్యాఖ్యానించారు.

ప్రస్తుతంవున్న రాష్ట్రాలను చిన్నచిన్న రాష్ట్రాలుగా విభజించాన్న వాదాలను అమె విమర్శించారు.

పాకిస్తాన్ యుద్ధ ఖైదీల తరలింపు

మూడవదశ నేడే ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 9— పాకిస్తాన్ యుద్ధఖైదీల, పౌర నిర్బంధితుల తరలింపు మూడవదశ వాఘాపట్టి రేవు ప్రాంతంలో అక్టోబర్ 31 వ తేదీతో ముగుస్తుంది.

మూడవదశ కార్యక్రమంలో మొత్తం 12000 మంది యుద్ధ ఖైదీలను, పౌర వ్యక్తులను తరలిస్తారు. వీరిని ఆగ్రా, మీరట్, రూర్కెలా నుంచి 10 ప్రత్యేక రైళ్ళలో తరలిస్తారు. ప్రతి రైలులో 840 మంది యుద్ధ ఖైదీలు వుంటారు.

ఈ క్రింది పేర్కొన్న తేదీలలో ఖైదీల తరలింపు జరుగుతుంది: 10. 12. 14 16. 17. 18. 19. 20 21. 22. 23. 28. 29. 30. 31.

ఇండియా ఈ వరకే 6018 మంది పాకిస్తాన్ యుద్ధ ఖైదీలను, పౌరులను తరలించింది: వీరిలో 2647 మందికి మానవతాదృక్పథంతో తరలించగా, 3369 మంది ఢిల్లీ ఒప్పందానికి అనుగుణంగా తరలించింది.

గౌహతిలో ప్రధానికి ఘనస్వాగతం

గౌహతి, అక్టోబర్ 9— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అస్సాంలో రెండు రోజుల పర్యటన నిమిత్తం నేడు ఇక్కడికి వచ్చినట్లు అమెకు ఘనస్వాగతం చెప్పారు.

యుద్ధరంగానికి అరబ్ దేశాల సేనల తరలింపు

ఈజిప్షియన్, సిరియా యుద్ధరంగంలో ఇతర అరబ్ దేశాల సేనలు చేరడం ప్రారంభమైంది.

క్వాంటారా పట్టణం ఈజిప్టు కైవసం

కయిరో, అక్టోబర్ 9— ఇజ్రాయెలీ ఆక్రమణలో వున్న సినాయ్ ద్వీపకల్పంలోని తూర్పు క్వాంటారా పట్టణాన్ని ఈజిప్షియన్ సేనలు కైవసం చేసుకున్నట్లు ఈజిప్షియన్ సైనిక ప్రతినిధి ఒకరు నిన్న రాత్రి ప్రకటించారు.

సమష్టి ప్రతిఘటన

ఈజిప్టు, సిరియా సేనలు సంయుక్తంగా ఇజ్రాయెల్‌పై నిన్న టాంకులతో, విమానాలతో భీషణ సమరంలో పాల్గొన్నాయి. సూయెజ్ కాలువ తూర్పుకట్ట "హార్లిగా" తమ ఆధీనంలోనే వున్నదని ఈజిప్టు ప్రకటించింది.

గోలాన్ హైట్స్‌వద్ద పశ్చిమ దిశగా సిరియన్ సైన్యం రెండవ రక్షణగోడ్ని తెరచి, పురోగమిస్తున్నట్టు సిరియన్ ప్రకటించింది.

జోర్డాన్‌చే రెండు విమానాలు కూల్చివేత

యుద్ధం నిస్తేజం కాగల అవకాశాలున్నాయి. తమ భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన రెండు ఇజ్రాయెలీ యుద్ధ విమానాలను కూల్చివేసినట్టు జోర్డాన్ నిన్న ప్రకటించింది.

డమాస్కస్‌పై ఇజ్రాయెల్ విమానాల దాడులు

నాలుగు ఫాంటమ్‌జెట్‌లను కూల్చివేసినట్టు సిరియా సైనిక ప్రతినిధి ప్రకటన

డమాస్కస్, అక్టోబర్ 9— ఇజ్రాయెలీ విమానాలు నేడు డమాస్కస్‌లోని పౌర జనాభాపై దాడిచేశాయని, ఈ సందర్భంలో తమ రక్షిత దళాలు నాలుగు ఇజ్రాయెల్ ఫాంటమ్ జెట్స్‌ను కూల్చివేసినట్టు జరిగిందని సిరియా సైనిక ప్రతినిధి చెప్పారు.

ఈ విమాన దాడిలో ఇజ్రాయెలీకు చెందిన అరు ఫాంటమ్ విమానాలు పాల్గొన్నాయని. వాటిలో నాలుగింటిని తమ విమాన విధ్వంసక శతఘ్నులు కూల్చివేశాయని అమెన వివరించారు.

టెల్‌అవీవ్ ప్రకటన

సిరియాలో ప్రధానంగా డమాస్కస్ నగరంలో వ్యూహరీత్యా ప్రధానమైన స్థావరాలపై తమ విమానాలు దాడులు జరిపినట్లు టెల్‌అవీవ్‌లో సైనిక ప్రతినిధి ఒక ప్రకటన చేశాడు.

ఈ దాడులు నేటి మధ్యాహ్నం జరిగినట్లు అయన తెలియజేశాడు.

ఈ పోరాటంలో పాల్గొంటున్న దేశం రాజధానులో దేనిపైన అయినా విమాన దాడి జరగడం ఇదే ప్రథమమని యు. పి. ఐ. వార్తాసంస్థ తెలియజేసింది.

నేడు మొత్తం ఎనిమిది పాంటమ్ విమానాలను కూల్చివేసినట్టు సిరియా ప్రకటించింది.

భారత రాయబారి సతీమణికి గాయాలు

డమాస్కస్ నగరంలోని పౌర నివాస ప్రాంతాలపై నేడు ఇజ్రాయెల్ విమాన దాడులు జరగగా గాయపడిన పౌరులలో భారత రాయబారి సతీమణి, పిల్లలు వున్నట్టు సైనిక ప్రతినిధి ప్రకటించాడు.

పాకిస్తానీయులారి, భార్య పిల్లలుకూడా గాయపడ్డారు. బ్యూరాక్రసీ సమితి అధికారి సతీమణి కూడా మరణించారు.

గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు. మరణించిన శ్రీ పేరు శ్రీమతి టిట్ భార్య అని తెలుస్తున్నది.

"విభజనతో సమస్యలు పరిష్కారం కాబోవు"

వెనుకబడిన ప్రాంతాలవారు అభివృద్ధి కృషికే ప్రాధాన్యమివ్వాలని ప్రధాని సూచన

గౌహతి, అక్టోబర్ 9— వెనుకబడిన ప్రాంతాల ప్రజలు తమ ప్రాంతాల అభివృద్ధి గురించి ఆలోచించాలని. ఇప్పుడున్న పరిస్థితులకి పేర్పాటువాదాన్ని అవలంబించరాదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ సూచించారు.

"విభజనవల్ల సమస్యలు పరిష్కారం కావు" అని అమె తనను సందర్శించిన మూడు గిరిజన ప్రతినిధివర్గాలకు చెప్పారు.

అస్సాంలో రెండు రోజుల పర్యటన జరిపేనిమిత్తం నేటి ఉదయం ఇక్కడికి వచ్చిన శ్రీమతి గాంధీ, వివిధ ప్రాంతాల అభివృద్ధి అవసరాలు ప్రభుత్వానికి తెలుసునని. అయితే, ఒక ప్రాంతానికి, మరొక ప్రాంతానికి పరిపోటీ మాదిరిగా వుంటుంది కనుక అన్ని ప్రాంతాలలో అభివృద్ధికృషి ఒకటిగానే ఉండిపోవని పేర్కొనారు.

గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని. అయితే బంగ్లాదేశ్ స్వాతంత్ర్యోద్యమానికి ముందు నివ్వడంవల్ల ఎన్నడైన భారం దృష్ట్యా దుర్భిక్ష పరిస్థితుల దృష్ట్యా కొన్ని కార్యక్రమాలు పడినా వలసివచ్చిందని అమె పేర్కొన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

బ్యాంక్ ఆఫ్ ఇండియా
(హెడ్ ఆఫీసు: బొంబాయి)
తే 10-10-73 దీ బుధవారం
ఉదయం గం॥ 11-10 నిలకు
అనకాపల్లిలో
మెయిన్‌రోడ్‌లో మా బ్రాంచికి విశాఖపట్నం జిల్లా కలెక్టరు శ్రీ S. N. అచంట I. A. S. గారు ప్రారంభోత్సవము జరుపనున్నారని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.
J. N. సక్సేనా, చీఫ్ మేనేజర్ & మేనేజింగ్ డైరక్టర్ — R. P. వైద్య, రీజనల్ మేనేజర్ — P. M. కార్యకర్త, మేనేజర్
D. సూర్యనారాయణ, ఏజెంట్

1973 అక్టోబర్ 10 బుధవారం	1973 అక్టోబర్ 11 గురువారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర ఆశ్వయుజశుద్ధచతుర్దశియో॥ ఉ॥ 9.32 పూర్వాషాఢ:సా॥ 6.03 వర్జ్యం: తె॥ 3.48 నుంచి 5.28 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ చతుర్దశి: ఉ॥ 9.28కి తరువాత పూ॥ 6.27 వర్జ్యం: లేదు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

పశ్చిమ ఆసియా యుద్ధం

ఇజ్రాయెల్, అరబ్ రాజ్యాల మధ్య మరొక సారి యుద్ధం ప్రారంభం కావడం ఆకస్మిక పరిణామం కాదు, ఆశ్చర్యకర పరిణామం కాదు. ఎప్పుడో ఒకప్పుడు ఇది తప్పదని అనుకుంటున్నట్టిదే.

1967 లో జరిగిన యుద్ధం ఆరురోజుల లోనే ముగిసింది. కాని, ఆనాటి యుద్ధ విరమణ పశ్చిమాసియాలో సుస్థిర శాంతిని నెలకొల్పలేకపోయింది. కడచిన ఆరేళ్ళలో లెక్కలేనన్నిసార్లు యుద్ధ విరమణ ఉల్లంఘనలు జరిగాయి. గత శనివారం ప్రారంభమైనట్టిది కేవలం మరొక ఉల్లంఘన మాత్రమే కాదు, అసలైన యుద్ధమే.

ఆరేళ్ళక్రిందటి యుద్ధంలో ఇజ్రాయెల్ అరబ్ రాజ్యాలను పూర్తిగా ఓడించింది. ఈజిప్టు, సిరియా, జోర్డాన్‌లకు చెందిన భూభాగాలను ఆక్రమించింది. వాటిని ఖాళీ చేయవలసిందిగా ఆదేశిస్తున్న భద్రతా సంఘం తీర్మానాలను అది తిరస్కరించింది. మరల మరల అరబ్ రాజ్యాలు తనపై దాడిచేయకుండా చేసే నిమిత్తం తాను ఆక్రమించుకున్న అరబ్ భూభాగాలలో కొంతమేరకు తన సరిహద్దులను విస్తరించుకోనివ్వాలని, అంతవరకు తాను మిగిలిన అరబ్ భూభాగాలను ఖాళీచేయబోయేదిలేదని అది పట్టుపట్టింది.

ఇందుకు అరబ్ రాజ్యాలు సహజంగానే అంగీకరించలేదు. తమ భూ భాగాల విముక్తికోసం అవసరమైతే తిరిగి యుద్ధం చేయడానికి అవి— ముఖ్యంగా ఈజిప్టు, సిరియాలు— ఆనాటి నుంచి సర్వసన్నాహాలు చేస్తూనే వున్నాయి. 1967 జూన్ యుద్ధంలో కోల్పోయిన ఆయుధ బలాన్ని తిరిగి భర్తీ చేసుకొనడమే కాక, నాటికంటె ఎంతో ఎక్కువగా అవి ఆయుధ బలాన్ని సమకూర్చుకొన్నాయి; నాటికంటె అవి అప్రమత్తంగా వున్నాయి, నాటికంటె అవి తమలో తాము సమైక్యంగా వున్నాయి.

ఈ సర్వసన్నద్ధత ఫలితమే నేడు పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం. దీన్ని ప్రారంభించింది ఇజ్రాయెల్ అవి అరబ్ రాజ్యాలు, అరబ్ రాజ్యాలేనని ఇజ్రాయెల్ పరస్పరం ఆరోపించుకుంటున్నప్పటికి, ఈజిప్టు, సిరియాలు సాధించిన ప్రారంభ విజయాలనుబట్టి అవే ఆకస్మికంగా దాడులను ప్రారంభించి వుండవచ్చునని అనుమానించవలసి వస్తున్నది.

యుద్ధాన్ని ముందుగా ఎవరు ప్రారంభించినప్పటికి, ప్రపంచరాజ్యాల సానుభూతి హెచ్చుగా అరబ్‌ల పట్ల కలదనడంలో సందేహంలేదు. ఇందుకు ముఖ్యకారణం— అరబ్‌లు తమ భూభాగాల విముక్తికోసం పోరాడుతున్నారు; కాగా, ఇజ్రాయెల్ పోరాటం వాటిని తన ఆక్రమణలో నిలుపుకొనడానికే.

అరబ్ భూ భాగాల నుంచి వైదొలగడానికి నిరాకరిస్తున్నందుకు ఇజ్రాయెల్‌ను ఖండించవలసిందే. ఐక్యరాజ్య సమితిలో సభ్య దేశమై వుండి, భద్రతా సంఘం తీర్మానాలను ఖాతరు చేయనందుకు దాన్ని అభిశంసించవలసిందే. అయితే, అదే సమయంలో, మొత్తం దోషం ఇజ్రాయెల్‌దేనని ఖండించడానికిముందు ఒక విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఇజ్రాయెల్ విస్తీర్ణం ఎనిమిదివేల చదరపు మైళ్ళకు మించదు; దాని జనసంఖ్య 30 లక్షలకు మించదు. ఇంత చిన్న దేశాన్ని, దానికంటె విస్తీర్ణంలో, జనాభాలో ఎన్నో రెట్లు పెద్దవైన అరబ్ రాజ్యాలు నిర్మూలం చేయగోరుతున్నాయి. ఇది తమ ధ్యేయమని ముఖ్యంగా ఈజిప్టు పెక్కుసార్లు బాహాటంగా ప్రకటించింది. ఈ పరిస్థితిలో ఇజ్రాయెల్ కడచిన ఇరవై అయిదేళ్లుగా సాగిస్తున్న పోరాటం తన మనుగడకోసమే కాదా?

ఈ సందర్భంలో ఇండియా వైఖరి దాని స్వప్రయోజనాలకు అనుగుణంగా లేదు. మొదటి నుంచి అరబ్ రాజ్యాలనే మనం సమర్థిస్తున్నాము. విస్కారణంగా ఇజ్రాయెల్ వ్యతిరేక వైఖరిని అనుసరిస్తున్నాము. అయినా, మనలను కష్టకాలంలో ఆదుకొనడానికి, మనపక్షాన ఒక్క మంచిమాట పలకడానికి ఏ అరబ్ రాజ్యం ఇంతవరకు ముందుకు రాలేదు. బంగ్లాదేశ్‌లోని ముస్లిములను ఆదుకొనడానికి మనం ఎన్నో త్యాగాలను చేసినప్పటికి అరబ్ రాజ్యాలు పాకిస్తాన్‌నే సమర్థించాయి. లేదా మౌనం వహించాయి తప్ప, మనలను బాహాటంగా సమర్థించలేదు. అయినప్పుడు, మనం పనిగట్టుకుని ఇజ్రాయెల్‌ను పూర్తిగా ఎందుకు ద్వేషిస్తూపోవాలో అర్థం కావడంలేదు.

ప్రస్తుత యుద్ధానికి కారకులెవరైనా, నింద ఎవరిదైనా, దాన్ని వెంటనే విరమింపజేయడానికి అగ్రరాజ్యాలు శ్రద్ధవహించాలి. ఈ యుద్ధంలో జయాపజయాలు ఎవరివైనప్పటికి అంతటితో పశ్చిమాసియా సమస్య సమసిపోదు. ఉభయపక్షాల మధ్య శాశ్వత శాంతిస్థాపన నిమిత్తమే అగ్రరాజ్యాలు యత్నించాలి.

షట్పూత్ర పథకానికి దారితీసిన పరిణామాలు —4

ఆంధ్ర మంత్రుల రాజీనామాకు పూర్వాపరాలు

(నిన్నటి సంచిక తరువాయి)

ఎవరు ఎన్నికి అడ్డుతగిలినా లెక్కచేసే నితిలో లేరు. అదే సమయంలో అంతకుముందు అందరు తమపై విశ్వాసం వుంచి నెత్తినపెట్టిన భారాన్ని దింపుకొనడానికి ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి పంచసూత్ర పథకాన్ని ప్రకటించారు.

ఢిల్లీ శాసకులను పురస్కరించుకుని ఆ నాటికానాడే, అక్కడికక్కడే ఈ పథకానికి మంత్రివర్గం ఆమోదం పొందాలని ముఖ్యమంత్రి నిర్ణయించుకున్నారు. తమ సహచరులను సంప్రతించడానికి వ్యవధి కావాలని ఆంధ్ర మంత్రులు కోందరు చేసిన విజ్ఞప్తి ముఖ్యమంత్రి మన్నించలేదు. అందుచేత ఆంధ్ర మంత్రులు ముఖ్యమంత్రి అధికార నివాసం వరండాలో వున్న మహమ్మదుని బయటకు వెళ్ళగొట్టించి, తలుపులువేసుకుని అక్కడికక్కడే చర్చించుకున్నారు. వారందరు ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. మద్దూరెడ్డిని ముఖ్యమంత్రితో మాట్లాడ్డానికి తమ ప్రతినిధిగా కూడా ఎన్నుకున్నారు.

తర్వాత మంత్రివర్గం పంచసూత్ర పథకాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. సమావేశంలో రెండు అంశాలపై ఆంధ్రమంత్రులు హామీకోరారు. కేంద్ర దేశీయాంగ శాఖ సహాయ మంత్రులు చెవిఫోన్‌లో హామీయిచ్చారు. ప్రధాన మంత్రికికూడా ముఖ్య మంత్రి పరిస్థితి వివరించారు.

ఆంధ్రమంత్రుల కోర్కెలు

ఆంధ్ర మంత్రుల కోర్కెలు:

1) ఆంధ్రప్రాంతానికి కూడా ప్రాంతీయ సంఘం ఏర్పాటు

2) వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఉదారమైన ఆర్థిక సహాయం కేంద్రం యివ్వడం.

అంతకుముందు జరిగిన పరిణామాలు, సమావేశాలు వారి బహిరంగ ప్రకటనలు ప్రతికలలో వున్న వేలాడుదలు కొండరు ఆంధ్ర మంత్రులను ప్రత్యేకించి శ్రీ బి. వి. మద్దూరెడ్డిని అర్థాత్రే కలవనుకున్నారు. తాము ఏకగ్రీవంగా పంచసూత్ర పథకాన్ని ఆమోదించడానికి వారు పేర్కొన్నారు.

ప్రధాన మంత్రి పరిస్థితిని ఉభయ ప్రాంతాల ఉద్యోగులు తిరస్కరించారు.

డిసెంబర్ మొదటి తేదీన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఏర్పాటైంది. సమావేశానికి ఒకరోజు ముందు ఉపముఖ్యమంత్రి ఒక లిఖిత పూర్వక

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి
హైదరాబాద్

బహిరంగ ప్రకటనను పత్రికలకు విడుదల చేశారు. ప్రధానమంత్రి పరిస్కారం చాలా ఉత్తమమైనదని, అంతకంటె గత్యంతరంకాని, ఉత్తమమైన పరిస్కారం కాని రెండు ప్రాంతాలకు ప్రయోజనం చేకూర్చేది వేరొకటి వుండదని ఆయన పేర్కొన్నారు. అందుచే దాన్ని ఆమోదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రధాని పరిస్కారాన్ని ఆంధ్ర, తెలంగాణా కార్యకర్తలు లేకుండా శ్రీ బ్రహ్మానందరెడ్డి సహచరులు, శ్రీ చెన్నారెడ్డి సహచరులు గట్టిగా వ్యతిరేకించారు.

సమావేశం చివరన ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు గంటన్నర ప్రసంగం చేసిన అనంతరం ప్రధాని పథకాన్ని వారు ఏకగ్రీవంగా ఆమోదించింది. అప్పుడు శ్రీ బి. వి. మద్దూరెడ్డి అందరికంటె ముందు వెళ్ళి, ముఖ్యమంత్రిని ఆలింగనం చేసుకుని, అభినందించారు.

పంచసూత్ర పథకాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ కాసనసభ కాంగ్రెసుసభ తీర్మానించి వారం తిరగక మునుపే డిసెంబర్ ఆరవతేది సాయంత్రం ఆంధ్రమంత్రులు పదిన్న శ్రీ సుబ్బారెడ్డి వాయుమార్గాన అయిదుగురు పత్యేక ప్రతినిధివర్గం ఢిల్లీ వెళ్ళింది.

తాము కోరిన వివరణను, హామీలను ప్రధాని ఇవ్వలేదు కనుక తాము మంత్రి పదవులకు రాజీనామా చేస్తున్నట్టు ఈ మంత్రులు ఢిల్లీలో ప్రకటించారు. కాంగ్రెసు అధ్యక్షునికి తమ రాజీనామా లేఖలు అందజేశారు.

ఈవార్త తెలిసిన ముఖ్యమంత్రి, ఇక్కడి రాజకీయవర్గాలు ఆశ్చర్యపోవడంజరిగింది. మంత్రివర్గం నుంచి వైదొలగదలచుకున్నవారు తమ రాజీనామా పత్రాలను ముఖ్యమంత్రికి అప్పగించడం సంప్రదాయమైతే, వారు ముఖ్యమంత్రికి ఆ విషయం చెప్పలేదు.

"మీరు రాష్ట్రపతి పాలనకోసం పనిచేస్తున్నారా లేక రాష్ట్రపతి విధిలో కోరుతున్నారా?" అని ప్రధాని ప్రశ్నించగా, వారుకూడా తమకు విశ్వాసం వున్నదని, తాము రాష్ట్రపతి విధానానికి అనుకూలంగా లేదని అందరు ఏక కంఠంతో ప్రధానికి చెప్పామని కూడా శ్రీ సుబ్బారెడ్డి ప్రకటించారు.

తమ రాజీనామా లేఖలను ఢిల్లీ వదిలిపెట్టడానికి రెండు, మూడు వారాల వ్యవధి ఇవ్వగలమని శ్రీ మద్దూరెడ్డి ప్రకటించారు.

అయితే, వారం తిరగేసరికి డిసెంబర్ 17 వ తేదీన విశాఖపట్నం సమావేశంలో ప్రత్యేక రాష్ట్రం కోరుతూ తీర్మానించడం జరిగింది

(సశేషం)

'సత్వరమే కావేరి నదీజలాల వివాదం పరిష్కారం'

శ్రీ కె. ఎల్. రావు సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 9— తమిళనాడు, కేరళ, మైసూర్‌ల మధ్య కావేరి నదీ జలాలను పంచుకునే సమస్యకు పరిష్కారం కనుగొనవలసిన సమయం వచ్చిందని కేంద్ర జల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కె. ఎల్. రావు నేడు చెప్పాడు.

కావేరి జలాల పంపిణీ వివాదం తీర్పుకాలంగా వున్నప్పటికి, ఈ వివాదం గురించి ఉన్నత స్థాయిలో ప్రారంభమైన చర్చలలో పాల్గొంటూ శ్రీ రావు ఈ వివరం చెప్పాడు.

మూడు రాష్ట్రాల ప్రయోజనాల దృష్ట్యా వివాదానికి పరిష్కారం కనుగొనవలసివున్నదని అన్నాడు.

సోవియెట్ అధికారులతో భారత బృందం చర్చలు

గోధుమ రవాణా సమస్యపై

మాస్కో, అక్టోబర్ 9— భారతదేశం నేడు ఎదుర్కొంటున్న చిక్కులను అధిగమించేందుకు దోహదపడేట్టు ఇండియాకు రిష్యా ఋణంగా ఇవ్వజూపిన 50 లక్షల టన్నుల గోధుమ రవాణాకు సంబంధించిన వివరాలను రూపొందించేందుకు భారత అధికార బృందం నిన్న ఇక్కడ సోవియెట్ అధికారులతో చర్చలు ప్రారంభించింది.

ఈ బృందానికి ప్రధాని కార్యదర్శి శ్రీ పి. ఎన్. ధార్ నాయకుడు. ఈ బృందంలో ఆహార శాఖ కార్యదర్శి, ఇతర అధికారులు వున్నారు.

ఈ చర్చలలో భారత రాయబారి శ్రీ షెల్వంకర్ కూడా పాల్గొన్నారు.

ఈ వారాంతానికి లాంఛనంగా ఒప్పందాలపై సంతకాలు జరుగనున్నవి.

దినవాక్యం

ప్రజాపార్టీపై వాఖ్య

ప్రజాపార్టీ పద్మశ్రీలను గురించి, పద్మశ్రీలను గురించి 1973 అక్టోబర్ మూడవ తేదీ నాటి "ఆంధ్రజ్యోతి" సంపాదకీయంలో చేసిన వ్యాఖ్యలు హుందాగాను, సంప్రదాయబద్ధంగాను లేవు ప్రజల హక్కులకు సంబంధించిన ఉద్యమాలలో పార్టీ పాలొనవలెనను, దాని తరఫున చేయబడిన ప్రకటనలలోను, పార్టీ నిర్వహించే పాత్రపై చేసే తీర్మానాలలోను వ్యక్తమయ్యే దాని వైఖరిని విమర్శించి వుంటే అది వేరే విషయం.

కాని, "ఆంధ్రజ్యోతి" సంపాదకీయంలో ప్రజాపార్టీపై చేయబడిన వ్యాఖ్య సముచితంగా లేదు. పత్రికల పేజీలను అందిన కలంలో వాటి ప్రతిపత్తిని, పద్మశ్రీ లేదనను పరిగణనలోకి తీసుకోకుండా, అన్నింటిని సమాన స్థాయిలో పరిగణించి గౌరవిస్తాము పార్టీలపై వ్యాఖ్యలు చేసే పత్రికాధిపతులు ఈ విషయాన్ని కూడా దృష్టిలో పెటుకోవాలి.

ఏ పార్టీని గురించికూడా అలాంటి సంపాదకీయ వ్యాఖ్యలు పునరావృతం కాబోవని అనుకున్నాము.

పెమ్మరాజు సుబ్బారావు,
అడ్వొకేట్, ఎలూరు రాష్ట్ర ప్రజాపార్టీ కార్యవర్గ సభ్యుడు

పి. అచ్చిరాజు,
తాడేపల్లిగూడెం

ప్రభుత్వం ఉత్తర్వులు, విదానాల అమలు సమస్య

కాంగ్రెసువాదులకు మంత్రి మిర్దా హితవు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబర్ 9— దేశంలో సోషలిజాన్ని తీసుకురావలేదు. ఇతర ప్రభుత్వోద్యోగులు తీసుకురావలేరని, అందువల్ల, ప్రతి స్థాయిలోను ప్రభుత్వ ఉత్తర్వులు, విధానాలు అధికారులు అమలుజరిపేటట్టు కాంగ్రెసు కార్యకర్తలు చూడాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ రామ్ నివాస్ మిర్దా చెప్పారు.

విప్లవాయుధం ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తలు సమావేశంలో ప్రసంగిస్తూ, అధికారులు జాప్యంచేసే యెడ్డుబడులను అరికట్టడంలో కాంగ్రెసు పార్టీ అప్రమత్తంగా వుండాలని శ్రీ మిర్దా హెచ్చరించారు.

ఇంతకుముందు జరిగిన మరొక వ్యక్తిగత ఆరోపణ సమయం ప్రస్తావించి, రాష్ట్రంలో కొంతకాలం క్రితంలో పుడ్డేకాలు పెరిగిన పరిణామం మూకుమ్మడి దౌర్జన్య తర్కలు జరిగాయని ప్రభుత్వం ఆ పర్యవసాలను అణచివేసిందనిఅయనచెప్పారు.

మరోక్క సమస్యకు వాస్తవ పరిస్కారం రాష్ట్రంలోని ప్రాంతాలలో వెనుకబాటు తనాన్ని తొలగించి, స్థానిక ప్రజలకుఉపాధి కల్పించడమేనని, అందుకు పట్పూత్ర పథకం ప్రాతిపదికయని శ్రీ మిర్దా చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు సమస్య

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు సమస్యం ప్రస్తావించి, గవర్నరు పరిపాలన కొనసాగిందాలని కేంద్ర ప్రభుత్వం అనుకితో లేదని, ప్రభుత్వంలోకి రావాలని కాంగ్రెసు వాదులు త్వరపడకూడదని చెప్పి, రాష్ట్ర సమైక్యతను కాపాడడానికి గ్రామాలకు వెళ్ళి, ప్రజలకు పట్పూత్ర పథకం గురించి వివరించాలని శ్రీ మిర్దా విజ్ఞప్తి చేశారు. తిరిగి సంస్థలో చేరవలసిందని అయిన ప్రత్యేక రాష్ట్ర కాంగ్రెసు వాదులను కోరారు. సమగ్ర రాష్ట్రాభివృద్ధికి శక్తివంతమైన ప్రత్యేక కాంగ్రెసు పార్టీ మాత్రమే కృషి చేయాలదని కేంద్ర మంత్రి గుర్తుచేశారు.

దేశంలోని పారిశ్రామిక రాజకీయ వృద్ధిని గురించి చెబుతూ, ప్రభుత్వ కార్యక్రమాలను స్థితిలు సరిగా ప్రదర్శించడం లేదని శ్రీ మిర్దా నిందించారు. కొద్దిమంది అక్రమాయిషీలో సత్రికలు వుండడమే అందుకు కారణమన్నారు. అందు పల్ల, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంలో కాంగ్రెసు పార్టీ ప్రముఖ పాత్ర వహించవలసి వుందని అయన అన్నారు.

శ్రీ మండలి ప్రసంగం

మాజీ రాష్ట్ర మంత్రి శ్రీ ఎం వి. కృష్ణారావు కాంగ్రెసు కార్యకర్తలకు పట్పూత్ర పథకాన్ని వివరిస్తూ, మరోకసారి ఆందోళన తీసుకురావడానికి ప్రస్తుత పరిస్థితి ఉపయోగించుకోడానికి జనసంఘం, స్వతంత్ర పార్టీలు ప్రయత్నిస్తున్నందున ఈ పారి అప్రమత్తతతో వుండాలని ఆయన కార్యకర్తలను హెచ్చరించారు.

ఆంధ్రులు బాధపడకుండానికి శ్రీ తెన్నేటి, శ్రీ అప్పన్న, శ్రీ జూపూడి ప్రభాకర్ పదవులని శ్రీ మండలి అరోపించారు.

మాజీ రాష్ట్రమంత్రి శ్రీ భద్రం శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ, శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వంపట్ల, ఆమె విధానాల పట్ల విశ్వాసం ప్రకటించారు. పట్పూత్ర పథకంలోని ఉపాధికల్పన అవకాశాలను ప్రభుత్వ రంగంలోని సంస్థలకు కూడా విస్తరించజేయాలని శ్రీ మీర్దాను కోరారు.

మాజీ రాష్ట్ర మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణ దాసు మాట్లాడుతూ, రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఎక్కువధనం కేటాయించాలని కేంద్రాన్ని కోరారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడు ప్రసంగిస్తూ, కాంగ్రెసు కార్యకర్తలపై గట్టి క్రమశిక్షణను ప్రదర్శనలను నిందనలను అమలు జరపాలని అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించాలని కోరారు.

శాసనసభ్యుడు శ్రీ పి. వి. రమణ, శాసనసభ్యుడు డాక్టర్ ఎం. ఆర్. డి.కె. శాసనమండలి సభ్యురాలు శ్రీమతి శాంతి, మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీ జి. వి. రమణ, పెందుర్తి సమితి అధ్యక్షుడు శ్రీ పి. అప్పల నరసింహం సభలో ప్రసంగించారు.

తదుపరి పట్టణ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు. కేంద్రప్రభుత్వ సంస్థలు మూసివేతలు ఎన్నుట చెల్లించే విధంగా విందనలు రూపొందించాలని అయన స్వాగతోపన్యాసంలో కోరారు.

చిత్తూరు జిల్లా గ్రామంలో దారుణ హత్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 9— హత్య చేయబడిన వ్యక్తిని చంపుతుడే శవదహనం కూడా చేసిన సంఘటన చిత్తూరు జిల్లాలోని వల్లాలపురంలో మొన్న మధ్యాహ్నం జరిగినట్టు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

చంద్రతుడు రామస్వామి మొలయ్య అనువానిని మొదట తుపాకితో కాల్చగా అతను కిందికి పడిపోగా, వానిని ఇంటిలోనికి ఈడ్చుకొనివచ్చి వంకర కత్తితో ముక్కలు ముక్కలుగా నరికి అ రుచువాడ అ ఇంటికి (గుడిని) నిప్పుపెట్టి శవదహనం చేసినటు వర్తమానంలో పేర్కొనబడినది.

చిత్తూరు జిల్లా పలమనేరు వర్కిల్‌కు చెందిన బొమ్మాయిపల్లి హరిజన వాడలోని మొలయ్య మాదిగ పశువులు నడుగుడు సహచరులతో కలసి వల్లాలపురానికి వచ్చారు. అక్కడి రామస్వామి అను వ్యక్తి పొలంకిపయ్యపై జరిపిన అత్యాచారం గురించి ప్రశ్నించాడు. దానికి రామస్వామి కోపోద్రిక్తుడై నాటు తుపాకితో మొలయ్య మాదిగపై కాల్పులు జరిపాడు.

కేంద్రపడిపోయిన మొలయ్యను తన గుడిపెలికి రామస్వామి తీసుకొనిపోయి వంకర కత్తితో వరికి పెలుపలకువచ్చి గుడిసెకు నిప్పుపెట్టగా మొలయ్యశవం దగ్ధమైనట్లు ఆ సమాచారంలో పేర్కొనబడినది. ఈ కార్యక్రమంలో రామస్వామి వెంటి తుడు) ఉంపుడుకత్తె కూడా తోడ్పడినట్టు దాంలో పేర్కొనబడినది.

రామస్వామి పారిపోయి వున్నాడు. తుపాకి కాల్పులలో గాయపడిన మాదిగన్ చిత్తూరు లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ప్రధానిచే వెల్లింగ్టన్ ఆస్పత్రి ఆకస్మికంగా తనిఖీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 9— ఇక్కడి వెల్లింగ్టన్ అనుపత్రిలో వి యమ్జన్సీ వార్డులో నిన్న హాయంత్రం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆకస్మికంగా కనుపించడంతో డాక్టరు, నర్సులు, రోగులు ఆశ్చర్యపోయారు.

శ్రీమతి గాంధి నేరుగా ఒక రోగివద్దకు వెళ్ళి "మీకు మంచిగా చికిత్స జరుగుతున్నదా?" అని ప్రశ్నించారు. కాలు విరిగి మంచంలో వున్న ఆరోగి "జరుగుతున్నది" అని సమాధాన మిచ్చాడు.

చాలామంది రోగులను కలుసుకున్న పిదప శ్రీమతి గాంధి అక్కడ వున్న డాక్టర్లు, నర్సులతో మాట్లాడుతూ, ఎ రోగి మంచికూడా ఎటువంటి ఫిర్యాదురాకుండా చూడాలని ఉద్బోధించారు.

అప్పుడిలో శ్రీమతి గాంధి వదిలి విమానాశ్రయానికి వెళ్ళారు.

పట్పూత్ర పథకానికి అన్ని వర్గాలవారి సమర్థన

కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య హర్షం

గుంటూరు, అక్టోబర్ 9— పట్పూత్ర పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అన్ని తరగతుల ప్రజలు ఆమోదించడంవల్ల కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య మొన్న రాత్రి కందుకూరు బహిరంగ సభలో ప్రసంగిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

పథకాలను పక్కదారిపట్టించి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గట్టిగా కృషిచేయాలని రాష్ట్రంలోని పాలకులకు శ్రీ రఘురామయ్య అన్ని తరగతుల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పథకం శ్రీ ఎన్. చెంచురామనాయుడు అధ్యక్షతన వహించారు. ఉలవపాడు సమితి అధ్యక్షుడు శ్రీ బి. వెంకటమ్మయ్య స్వాగతం చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవదశను పూర్తిచేయడంద్వారా ఈ ప్రాంతానికి నాగార్జునసాగర్ ఎడమ కాలువ చేయాలని గ్రామస్థులు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

పటుకు హోలు వద్దనే కలెక్టర్ శ్రీ టి. ఆర్. ప్రసాద్ పరిషత్ చైర్మన్ శ్రీ డి. వి. రమణారెడ్డి పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. వెంకటరెడ్డి శాసనసభ్యుడు శ్రీ జి. వి. రత్తయ్య పాల్గొనుచున్నారు.

యూ మాదు

రాష్ట్రంలో త్వరలోనే ప్రజాప్రభుత్వం ఏర్పడుతుందని కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య మొన్న యూమాదు వద్ద ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవంచేయుచు చెప్పారు. 15 వేల రూపాయల వ్యయంతో ఆ భవనం నిర్మించారు. సభకు శ్రీ ఎన్. చెంచురామనాయుడు అధ్యక్షతవహించారు.

రాష్ట్రంలో త్వరలోనే ప్రజాప్రభుత్వం ఏర్పడుతుందని కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య మొన్న యూమాదు వద్ద ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవంచేయుచు చెప్పారు. 15 వేల రూపాయల వ్యయంతో ఆ భవనం నిర్మించారు. సభకు శ్రీ ఎన్. చెంచురామనాయుడు అధ్యక్షతవహించారు.

కనిగిరి తాలూకాకు మరింత ఆర్థిక సహాయం

ఒంగోలు, అక్టోబర్ 9— పట్పూత్ర పథకంకింద వెనుకబడిన ప్రాంతమైన కనిగిరి తాలూకాకు కేంద్రం మరింత ఆర్థిక సహాయం చేయనున్నట్టు కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నిన్న ఇక్కడికి సమీపంలోని కనిగిరిలో జరిగిన సభలో తెలియజేశారు.

తమ సహచరులతో అయన ప్రసంగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి వనరులు తగినన్ని లేవని, ఎన్నాటిచేయనున్న అభివృద్ధిబోర్డు, తరచు దుర్భిక్షానికి లోనవుతున్న ప్రాంతాలను మెరుగుపరచేందుకు దోహదం చేస్తుందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ, దేశం అన్నిరంగాలలోను అభివృద్ధి చెందుతున్నదని పేర్కొంటూ పరిశ్రమలకు అధ్యంచి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు'

11 లక్షలరూపాయలతో నిర్మిస్తున్న కనిగిరి లక్షిత మంచినీటి పథకం 1974 జూన్ నాటికి పూర్తవుతుందని, ఈ పథకంవల్ల మంచినీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని అయన అన్నారు.

రాశిఫలం

10-10-1973 బుధవారం

శ్రీ ప్రమాదీచ అశ్వయుజ శుద్ధ త్రయోదశి బుధవారం పూర్వాభాద్ర నక్షత్రం, ఈ రోజు పుట్టిన వారు, ప్రయాణాలలో సంతోషపడతారు, ఇతరులకు సహాయం చేస్తారు. దిబ్బమీద అదృష్టం.

మేషం: ధారాళంగా డబ్బు ఖర్చుపెట్టి, తిండి, బట్టలు మొదలయినవి కొంటారు. వ్యవహారాలంటే చాలా అశ్రద్ధగా చూస్తారు. వృత్తి, వ్యాపారాలలో సంతృప్తి ఉండదు.

వృషభం: తల పెట్టినపనులు సరిగా పూర్తికావు. కష్టాలెక్కువ. డబ్బు సమస్యలుంటవు. మీ అభివృద్ధనలకు డబ్బు ఉపయోగపడదు. అగాధాలు వస్తవి. విద్యకు కష్టాలు.

మిథునం: మీద రిహార్సల్‌గా బ్రతకడానికి వీలు లేకుండా, కొందరు మీ చెంత తిరుగుతూ వుంటారు. ఇది మనస్సుకు చాలా చికాకు కలిగినుంది. ఉద్యోగంలో బాధ్యత లెక్కువ.

కర్కాటకం: ఈ రోజు కొంతవరకు మనశ్శాంతి ఏర్పడుతుంది. చిక్కులలో నుంచి బయటపడతారు. వ్యవహారాలలో అనుకూలం కలగకపోయినా ఆశ తగ్గదు. వృత్తిలో కొంత వృద్ధి.

సింహం: ఈ రోజు మీరు మనస్సును విగ్రహించుకోవాలి. ఏ కార్యం తలకెత్తుకోకుండా కాలం చెల్లించడం అవసరం. మీ మాట చెలామణీకాదు. వృత్తిలో ఎగుడు దిగుడు ఉండవు.

కన్య: మీ మాటను కాపాడుకోవాలి. ముందుగా కాపాడుకుంటే తరువాత వారిలో ఏకత్వం. తరువాత, వారిని సమర్థించుకోడానికి ప్రయత్నించాలి. ఉద్యోగంలో ప్రమోషన్.

తుల: అనుకూలమయిన రోజు. ముఖ్యమయిన అప్పులు మొదట మీ అభివృద్ధనలను కాపాడతాయి. తరువాత ఒప్పుకోగలరు. ఇది మీకు కొంత శాంతినిస్తుంది. కుటుంబంలో వింతలు కార్యాలు.

వృశ్చికం: మీ ఆలోచనలు అంగీకరించనివారిని అలక్ష్యంగా విడిచిపెడుకొనిపోతారు. ఇందువల్ల కొంత నష్టం భరించవలసి వచ్చినా మీద బాధపడరు. ఎటువంటి పెడగుతుంది.

ధనుస్సు: సంతృప్తికరమయిన రోజు. మీ మనస్సులో మీ అభివృద్ధనలకు కార్యరూపం కుదురుతుంది. ఖర్చు వాయిదా పడతారు. వృత్తి, వ్యాపారాలు శ్రమలేకుండా సాగుతవి. డబ్బు చిక్కు వుండదు.

మకరం: ఈరోజు బాగా ప్రోత్సాహకరంగా వుంటుంది. రాజకీయాలలో ప్రవేశం పొందుతారు. మొండి వ్యవహారాలు అనుకూలంగా తేలుతవి. వ్యాపారాలు హాయిగా సాగుతవి.

కుంభ: డబ్బు ఇచ్చిపుచ్చుకుంటారు. అధికారులు మీకు అనుకూలంగా మెలగుతారు. ఉద్యోగంలో వృద్ధికి మార్గం వస్తుంది. వ్యవహారాలు అస్తవ్యస్తంగా తొలంగుతవి.

మీనం. అధికార్యాల ప్రయత్నాలలో, అకస్మాత్తుగా చేదులు ఎదురౌతవి. వ్యాపారాలు చాలా దారాళంగా సాగుతవి. వ్యవహారాలలో విజయం తంగా వుంటుంది. సంఘంలో గౌరవ పెరుగు

బ్రెజ్నెవ్‌కు ప్రెసిడెంట్ నిక్సన్ వర్తమానం

పశ్చిమ ఆసియా యుద్ధం స్వస్తికి రష్యా మద్దతు సంపాదించడానికి కృషి

వాషింగ్టన్, అక్టోబరు 8 — పశ్చిమ ఆసియా యుద్ధం స్వస్తికి రష్యా మద్దతు సంపాదించే నిమిత్తం హోవెయిట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు బ్రెజ్నెవ్‌కు ప్రెసిడెంట్ నిక్సన్ వ్యక్తిగతంగా ఒక సందేశం పంపారని. దానికి సమాధానం వచ్చిందని వైట్ హౌస్ నేడు ప్రకటించింది.

ఆ తర్వాత నిక్సన్ ఎత్తికల వాటితో మాట్లాడుతూ పశ్చిమ ఆసియా యుద్ధాన్ని అంతమొందించడానికి అమెరికా ఒక ప్రతిపాదన చేయగలదని, అది పోరాటం విరమణకు తోడ్పడగలదని తాను ఆశిస్తున్నానని చెప్పారు.

ఓవల్ కార్యాలయంలో నిక్సన్ ఎత్తికల వాటితో మాట్లాడిన తర్వాత ఆయన ఎత్తికా కార్యదర్శి హెన్రీ కిసింజర్ మాట్లాడుతూ నిక్సన్, బ్రెజ్నెవ్‌లు తమ్ము తమ అభిప్రాయాలను తెలియజేసుకున్నారని చెప్పారు. అమెరికాలోని సోవియట్ దౌత్య కార్యాలయం, మాస్కోలోని అమెరికన్ దౌత్య కార్యాలయం ద్వారా ఈ చర్చలు జరిగినట్టు ఆయన చెప్పారు.

పశ్చిమ ఆసియా యుద్ధం విషయంలో భద్రతా సంఘంలో తాము ప్రతిపాదించనున్న తీర్మానానికి అంతర్జాతీయపు మద్దతు కోసం కృషి చేస్తున్నామని, అది సాధ్యమైనంతమేరకు అంతమొందించగలదని ఆశిస్తున్నామని ప్రెసిడెంట్ నిక్సన్, విదేశాంగ మంత్రి కిసింజర్ చెప్పారు.

భద్రతా సంఘంలో తీర్మానానికి అమెరికా కృషి

పశ్చిమాసియాలో వెంటనే యుద్ధవిరమణ జరగాలి. సేనలు పోరాటం ప్రారంభం కావడానికి ముందు స్థావరాలకు ఉపసంహరించుకోవాలని కోరుతూ భద్రతాసంఘంలో తీర్మానం ప్రతిపాదనకు అమెరికా యోచిస్తున్నట్టు లండన్‌లో రాత్రి వర్గాలు వెల్లడించాయి.

పశ్చిమాసియాలో భారతీయులు క్షేమమే నట

న్యూఢిల్లీ, అక్టోబరు 8 — అరబ్-ఇజ్రాయెల్ యుద్ధంలో పాల్గొంటున్న దేశాలలో నివసిస్తున్న భారతీయులు క్షేమంగా వున్నట్టు ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

కరాచీ, డమాస్కస్‌లతో సహా ఇతర దేశాలలో భారత దౌత్య కార్యాలయాల నుంచి ఈవర్తమానం అందినదని అన్నారు.

డాలర్ విలువ తరుగుదల

పశ్చిమాసియా యుద్ధంవల్ల

ప్రాంక్‌ఫర్ట్, అక్టోబర్ 8 — పశ్చిమాసియా యుద్ధం వలితంగా కొన్ని యూరోపియన్ దేశాల రిజర్వ్ నిధుల ముందు అమెరికన్ డాలర్ విలువ పడిపోయినట్టు విదేశ మారక ద్రవ్య వ్యాపార వర్గాలు పేర్కొన్నాయి.

ఫలితంగా ఈ అస్థిరస్థితి లండన్‌లో బంగారం ధర పెరుగుదలవల్ల వ్యక్తమవుతున్నది.

ఇండియాలో వెండి, నూలుధరల పెరుగుదల

బొంబాయి, అక్టోబరు 8 — వస్త్ర ధరలు ముఖ్యంగా పొడుగుపింజ వస్త్ర ధరలు పశ్చిమాసియా యుద్ధంతో అకస్మాత్తుగా పెరిగింది.

బొంబాయిలో వెండి సేర 13 పాయింట్లు, ఢిల్లీలో ఏడు పాయింట్లు, అహ్మదాబాద్‌లో అయిదు పాయింట్లు పెరిగింది.

పశ్చిమాసియా యుద్ధ సమస్య

జనరల్ అసెంబ్లీలో ఈజిప్టు, ఇజ్రాయెల్ పరస్పరారోపణలు

న్యూయార్క్, అక్టోబర్ 8 — సమితి జనరల్ అసెంబ్లీ నేడక్కడ సమావేశమైనప్పుడు పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభించినందుకు ఇజ్రాయెల్, అరబ్ దేశాలు పరస్పరం విదారోపణలు చేసుకొన్నాయి.

సంభాషణలు సమాధానం జరుగవలసివుంది. యుద్ధ సమస్యను పరిష్కరించే విషయంలో వివిధ అభిప్రాయాలు వున్నాయి.

135 దేశాల ప్రతినిధులు హాజరైన జనరల్ అసెంబ్లీలో ఇజ్రాయెల్ ప్రతినిధి అబా ఆబన్ ఇలా అన్నారు:

"శాంతిపు సరియాలు యుద్ధం ప్రారంభించినవన్ని సంగతి అంతర్జాతీయవాదులు మర్చిపోగా, పుడుపుకిరాగని తిరిగివచ్చి శ్రీ లేవా పుడుపుకు ఈ సమావేశంలోగాని, బయటగాని ఎవరూ లేరు" అని అన్నారు.

సిరియా డిప్యూటీ విదేశాంగమంత్రి స్టాన్లీ జకారియా ఇస్మాయిల్ మాట్లాడుతూ దురాక్రమణను ఇజ్రాయెల్ ముందుగా ఖండించినదని చెప్పినప్పుడు మేరకు దాడులు జరిపిందని ఆరోపించాడు.

ఈజిప్టు విదేశాంగమంత్రి ఎస్. ఎల్. ఎయిత్ మాట్లాడుతూ, తమ దేశం ఆత్మ రక్షణకు రణరంగంలోకి దిగిందని, ఈజిప్టు మీద గుండెలోనే ఈజిప్టు ఎత్తుకు ఎగురవేసిందని అన్నారు.

ప్రభుత్వ నిర్ణయం పట్ల ఉద్యోగుల అసంతృప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 8 — మూడవ వేతన సంఘం సిఫారసులపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపట్ల అసమ్మతి సూచకంగా ఈ నెల మూడవ వారంలో దేశవ్యాప్తంగా నిరసన దినం నిర్వహించాలని వివిధ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలు నిర్ణయించాయి. వివిధ అంశాలలో కార్యక్రమాన్ని గురించి చర్చించడానికి నవంబరులో కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమస్యల సదస్సు నిర్వహించాలని కూడా నిర్ణయించాయి.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య, అఖిల భారత రక్షణ ఉద్యోగుల సమాఖ్య, రైల్వే, తపాలా సమాఖ్య, కేంద్ర సచివాలయ ఉద్యోగుల సంఘ, రక్షణ సంస్థల నేడక్కడ సమావేశమై ఉద్యోగులతో చర్చల సందర్భంగా వెలువరించిన ఆశలను ప్రభుత్వ ప్రకటన నమ్మకం చేసిందని ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొంటాయి.

ప్రభుత్వం నిర్ణయంవల్ల ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనేందుకు కార్యాచరణ మార్చి. సమస్యలపై ఉద్యోగులకు ఈ సంస్థల ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తారు.

శ్రీ బి. భగవతి హర్షం

అయితే, కేంద్ర ప్రభుత్వ నిర్ణయంవల్ల ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ బి. భగవతి తమ హర్షాన్ని వెలిబుచ్చారు. ఈ నిర్ణయంవల్ల మూడవ, నాల్గవ తరగతి ఉద్యోగులు లాభం పొందుతారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ అద్వాని వ్యాఖ్య

ప్రభుత్వ నిర్ణయాన్ని తిరస్కరించడం మినహా కేంద్ర ప్రభుత్వోద్యోగులకు వేరు మార్గంలేదని జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వాని వ్యాఖ్యానించారు.

శ్రీ బెనర్జీ విమర్శ

మూడవ వేతన సంఘం సిఫారసులపై కేంద్ర ప్రభుత్వం గైకొన్న నిర్ణయంపట్ల సి. పి. ఐ. నాయకుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ తమ అసంతృప్తిని వ్యక్తపరచారు. ఎన్నికల రంగంలోని ఉద్యోగుల కనీస వేతనంతో సమానంగా తమ జీతం పెంచడం జరగాలని కేంద్రప్రభుత్వోద్యోగుల కోర్కెపై ప్రభుత్వం వెంటనే సంప్రదింపుల ప్రారంభించాలని ఆయన కోరారు.

శ్రీ ఎస్. చంద్రశేఖరన్

మద్రాసు, అక్టోబర్ 8—కేంద్రప్రభుత్వ నిర్ణయం పూర్తి అసంతృప్తిని కలగించిందని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య అఖిలభారత కమిటీ కార్యదర్శి శ్రీ ఎస్. చంద్రశేఖరన్ విమర్శించారు.

అఖిలభారతంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ. వి. కె. చైతన్య నేడొక పత్రికా ప్రకటనలో విమర్శించారు.

సమ్మె చేస్తామని రైల్వే కార్మికుల బెదరింపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 9 — మూడవ వేతన నిర్ణయ సంఘం సిఫారసులపై కేంద్ర ప్రభుత్వం గైకొన్న నిర్ణయంపట్ల సి. పి. ఐ. నాయకుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ తమ అసంతృప్తిని వ్యక్తపరచారు.

ఎన్నికల రంగంలోని ఉద్యోగుల కనీస వేతనంతో సమానంగా తమ జీతం పెంచడాన్ని కేంద్రప్రభుత్వోద్యోగుల కోర్కెపై ప్రభుత్వం వెంటనే సంప్రదింపుల ప్రారంభించాలని ఆయన కోరారు.

శ్రీ ఎస్. చంద్రశేఖరన్

మద్రాసు, అక్టోబర్ 8—కేంద్రప్రభుత్వ నిర్ణయం పూర్తి అసంతృప్తిని కలగించిందని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య అఖిలభారత కమిటీ కార్యదర్శి శ్రీ ఎస్. చంద్రశేఖరన్ విమర్శించారు.

అఖిలభారతంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ. వి. కె. చైతన్య నేడొక పత్రికా ప్రకటనలో విమర్శించారు.

రాష్ట్రంలో వచ్చే నెలలో ప్రజా ప్రభుత్వం సాధన

న్యూఢిల్లీ, అక్టోబర్ 8 — ఆంధ్రప్రదేశ్ ఉత్తరప్రదేశ్‌లలో వచ్చే నవంబరులో ప్రజా ప్రభుత్వాలు ఏర్పడవచ్చునని అనుకొంటున్నారు.

ముఖ్య విధానాల సమస్య ఎదిరించి రాష్ట్ర రూపొందించిన పట్టుదల ఆంధ్ర తెలంగాణాలలో అధిక సభ్యుల మద్దతు లభించడంతో రాష్ట్రపతిపాలన రద్దుగాని మంత్రివర్గం ఏర్పాటు మార్పు సంభవం అయినదని భావిస్తున్నారు.

అయితే, ఆంధ్రప్రదేశ్ ఉత్తర ప్రదేశ్‌లలో వాయుకల్యాణ్ కాంగ్రెసు అధికార సర్దుబాటు ఎదుర్కొన్న వలనే పుంటుందని అనుకొంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా కొనసాగుతున్న శ్రీ పి. వి. నరసింహారావుతిరిగి ముఖ్యమంత్రి కావడానికి తీవ్రంగా కృషిచేస్తున్నారు. అయితే, ఆయనకు తెలంగాణా సభ్యులలో తీవ్రవ్యతిరేకత వుంది.

ముఖ్యమంత్రి పదవికి ఇంకా ఈ క్రింది

(1 వ పేజీ తరువాయి)

అయితే న్యాయి ఇస్తాను ఎట్టి తీర్మానాన్ని ప్రతిపాదించలేదు.

న్యాయి తమ ప్రసంగంలో ముందు యుద్ధానికి విస్తృతి జరిగాలని పేర్కొన్నారు. ముందు యుద్ధవిరమణకు పట్టు చేయాలని ప్రతిపక్ష ప్రతినిధి కోరారు.

అరబ్ దేశాల ప్రాంతాలనుంచి ఇజ్రాయెల్ తన సేనలను ఉపసంహరించుకునే వరకు ఎటి కొత్త తీర్మానం చేయరాదని సోవియట్ ప్రతినిధి జాకోబ్ మాలిక్ పేర్కొన్నారు.

కిసింజర్ సూచన

పశ్చిమాసియా యుద్ధానికి సంబంధించి సోవియట్ యూనియన్ బాధ్యతాయుతమైన పాత్రధారి అవలంబించాలని అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ సూచించారు. బాధ్యతా రహితంగా వ్యవహరిస్తే ప్రాక్ ఎప్పుడు పామరస్యం కలిగేవని ఆయన హెచ్చరించారు.

కిసింజర్ హెచ్చరికను శ్రేష్ఠమైన బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించినట్టుగా అర్థం చేసుకోనరాదని అమెరికా విదేశాంగశాఖ అధికారులు వ్యాఖ్యానించారు.

అదిసత్యం సాధించగల స్థితికోసం ఏ దేశమైనా ప్రయత్నించిన పక్షంలో దానితో తాము వ్యతిరేకిస్తామని కిసింజర్ అన్నారు.

యుద్ధ విరమణకు ఇజ్రాయెల్ షరతు

1967 యుద్ధ విరమణ శ్రేణికి అరబ్ సేనలు వైదొలగాలని గోల్డామీర్ స్పష్టీకరణ

జెరూసలెం, అక్టోబర్ 8—1967 యుద్ధ విరమణ శ్రేణికి అరబ్ సేనల ఉపసంహరణ జరిగినంత వరకు కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించబోదని ప్రధాని గోల్డామీర్ స్పష్టం చేశారు.

ఎల్మాసియా యుద్ధానికి సంబంధించి సంతవరకు రాజకీయ పరిణామాలను ప్రధాని గోల్డామీర్ తన్నపట్టుకొనివచ్చి తెలియజేశారు.

రక్షణమంత్రి మోషేదయాన్, వైమానిక దళ చీఫ్ జనరల్ బరాక్, డేవిడ్ ఎలాజార్ యుద్ధ పరిస్థితిని మంత్రిమండలికి వివరించారు.

పట్టు ప్రభుత్వం ప్రకటనవల్ల తెలుస్తున్నది.

రాష్ట్రపతి పాలన

కేంద్రమంత్రి మండలి నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8 — ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపతి పాలనలో వుంచడానికి కేంద్ర మంత్రిమండలి నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ రద్దు చేయడానికి కేంద్ర మంత్రిమండలి నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ రద్దు చేయడానికి కేంద్ర మంత్రిమండలి నిర్ణయించింది.

పోలీసు కాల్పులు

ఇద్దరు మృతి

కలకత్తా, అక్టోబర్ 8 — పశ్చిమ బంగాళాలో ఇద్దరు మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు.

ఇండియాకు 22 కోట్ల మేరకు స్విట్జర్లాండ్ బుణాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 9 — ఇండియాకు 22.5 కోట్ల రూపాయల మేరకు రెండు బుణాలివ్వడానికి సంబంధించి స్విట్జర్లాండ్, భారత దేశాల మధ్య నేడు ఒప్పందాలు కుదిరినవి.

ఒకటి అభివృద్ధి బుణం — 350 లక్షల స్విస్ ఫ్రాంకులు మరొకటి ఆహార బుణం 550 లక్షల స్విస్ ఫ్రాంకులు.

ఈ ఒప్పందాలపై ఇండియా తరపున ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎం. జి. కౌల్, స్విస్ రాయబారి ఫ్రిట్జ్‌లీ సంతకాలు చేశారు.

350 లక్షల స్విస్ ఫ్రాంకుల (8.75 కోట్ల రూపాయల) అభివృద్ధి బుణాన్ని ఒప్పందాలు సవరించి వారం రోజుల్లో వాడగల వందల కిరణ వాల్ల ట్రాన్సమిషన్ పరికరాలకు విదేశ మారకద్రవ్య వ్యయం నిమిత్తం వినియోగిస్తారు. ఈ బుణానికి ఒక శాతం వడ్డీ 50 సంవత్సరాల కాలంలో తిరిగి చెల్లించవచ్చు.

13.75 కోట్ల రూపాయల అభివృద్ధి బుణంలో దిగుమతుల వ్యయం రూపంలో ఎక్కువ శాతం మేరకు ఇండియా జరిపినట్లవుతుంది. మిగిలిన 00 శాతం మొత్తాన్ని స్విస్ ప్రభుత్వం. స్విస్ బ్యాంకుల సంఘం అందజేస్తాయి.

ఈ బుణానికి ఒక శాతం వడ్డీ దీనిని 18 నెలల కాలంలో తిరిగి చెల్లించవలసి వుంటుంది.

ఈ ఒప్పందాలు, 1974 జూన్, జూలైలలో స్విస్ ఫ్రాన్సిస్టు సమావేశం పాటించిన తరువాత అమలులోకి వస్తాయి.

స్విట్జర్లాండ్ రెండు ఇండియాకు రెండు బుణాలు ఇచ్చి వున్నది.

సంగ్రహ వార్తలు

"ఇజ్రాయెల్ ప్రకటన మోసం"

డమాస్కస్, అక్టోబరు 8— గోలాన్ వ్యూహ ప్రాంతంలో సిరియన్ సేనల పురోగతిని అరికట్టినట్లు ఇజ్రాయెల్ రేడియో చేసిన ప్రకటన మోసపూరితమని సిరియా రేడియో తెలియజేసింది.

హిందూస్తాన్ టైమ్స్ మాజీ అసిస్టెంట్ ఎడిటర్ మృతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 8— హిందూస్తాన్ టైమ్స్ మాజీ అసిస్టెంట్ ఎడిటర్ శ్రీ జగ్గర్ సేన్ నేడక్కడ మరణించారు. ఆయన వయస్సు 56 సంవత్సరాలు.

పంటు నగరాల వార్తలు

ఆంధ్ర మహిళాసభ ఆదర్శం

హైదరాబాద్, అక్టోబర్ 9 — ఆంధ్ర మహిళా సభ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బి. ఇడి. కోర్సులో రెండవ సంవత్సరం నూటికి నూరు మంది. మొదటి సంవత్సరం నూటికి 90 మంది ఉత్తీర్ణులయారు. ఈ వివరాలు ఇటీవల జరిగాయి.

* * *

హైదరాబాద్, అక్టోబర్ 9—బాంక్ గైడ మిక్స్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుగా కుమారి జి. కౌసల్య ఎన్నికయారు.

* * *

హైదరాబాద్, అక్టోబర్ 9 — శ్రీ దుర్గా నాట్య కళామండలి సర్వసభ్య సమావేశంలో శ్రీ వి. కమలాకరరావును అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు.

శ్రీయుతులు ఎన్. డి. నాగేశ్వరరావు, వి. వేదాకివరావులు ఉపాధ్యక్షులుగా, శ్రీ ఏకా వెంకటనుద్దారావు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ప్రధాన పోషకులుగా శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి వుంటారు.

శ్రీ మూలి సస్పెన్షన్

హైదరాబాద్, అక్టోబర్ 9 — రాష్ట్ర వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరెక్టరేట్ ఉద్యోగి శ్రీ ఆర్. బి. మూలి సస్పెన్షన్ కాలం వ్యవధిని నిరవధికంగా పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

శ్రీ అమరనాథరెడ్డి అస్వస్థత

హైదరాబాద్, అక్టోబర్ 9— యువ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి శ్రీ అమరనాథరెడ్డి గుండెపోటుతో రాయదుర్గంలో అస్వస్థతతో చేరారని తెలిసింది.

నెల్లూరు నెల్లి శ్రీ రెడ్డిని మూసేందుకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తిరిగి ఈ రాత్రి ఇక్కడికి రానున్నారు.

శ్రీ అమరనాథరెడ్డి క్రమంగా కోలుకుంటున్నారని ఇక్కడికి అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

ఫోరక్లోజరుకు ఇరుపురి అరెస్టు

హైదరాబాద్ అక్టోబరు 9—గ్రామీణ కార్మిక పేమెంట్ బిల్లులను కొంగ వంతకాలంలో దాటలేకపోవడం కారణం రెండు మూసాగా ప్రభుత్వ రంగం 15 133 గ్రామాలు అక్రమంగా తీసుకొంటున్న పేరంపేట మాజీ సర్పంచ్ అరెస్టు శ్రీ వయాన్ అజుల్ రజాక్‌ను. గాంధీ ఆస్పత్రి లాబ్ అటెండర్ శ్రీ బి. శేఖర్‌రావును నగర కైలాసాంధ్ర పోలీసులు ఇటీవల ఇక్కడ అరెస్టు చేశారు.

డా॥ రాయ్
గుప్త రోగముల నివారణ నిపుణులు

ఆనందము లేనిదే జీవితము లేదు

నవంబరులో ఎంతోమంది స్త్రీలు-పురుషులు దవాఖానా, పొందర్యము ఉండకపోవడ బలహీనత ఉండడమువల్ల జీవితమునుక్క ముఖ్యమైన సుఖమును పొందలేక పోతున్నారు. మా యొక్క 23 సంవత్సరాల అనుభవంతో తయారుచేసిన మందులనువారి జీవితంయొక్క సంపూర్ణసుఖమును పొందండి. పరమాల బలహీనత విద్యుచ్ఛక్తి యంత్రముంచే బాగుచేయబడును.

సంప్రదించువేళలు: ఉ॥ 8-00 నుండి 1-00; సా॥ 4-00 నుండి 9-30

రాయ్ మెడికల్ హాల్ అలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ-3, ఫోన్ 74658 [ఆదివారంరోజు మాత్రమే తెరచి వుంచబడును]

దీపావళి కానుక

జనాదరణగల పాప్యులారిటీ పోటీ

ప్రవేశ రుసుము - లేదు-మీరు బహుమతిని గెలుచుకొందగలరు.



మొదటి బహుమతి ఒక స్కూటరు లేదా ఆటోమాటిక్ రిఫ్రిజిరేటర్. రెండవ బహుమతి: ఒక డెస్కుకాలుడు లేదా ఆటోమాటిక్ కెమెరా లేదా రేడియో గ్రాం. మూడవ బహుమతి: (100) నేమన్ డీలక్స్ ఆపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వేవర్లు ట్రాన్సిస్టర్ రేడియో. 250/- నగదు బహుమతి: (100) పెలాసోనిక్ 3 బ్యాండ్ ఆల్ వేవర్లు పోర్టబుల్ ఆపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ రేడియో. 250/- నగదు బహుమతులు ఇవ్వబడును.

మీరు చేయవలసినది?

40 (నలభై) నుండి 55 (యాభై అయిదు) వరకుగల అంకెలను విలువిగా అడ్డుగా, అయిదుగా ఎక్కువగా మొత్తము 100 (నూటతొంభై) వచ్చునట్టు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై గడులను పూరించవలయును. ఎంట్రీ ఫీజు: ఎంట్రీ ఫీజు లేదు. ఇది ఒక పాప్యులారిటీ పోటీ మాత్రమే.

ఆఖరిపోస్టింగ్ తేదీ 18-10-73 ఫలితంతేదీ. 20-10-73

పోటీకి నిబంధనలు: (1) వాడా కాగితము ఉపయోగించాలి (2) పెన్సిలు, పెన్నులు, కలరింగులు కలవు. పోటీకి అనుమతించబడవు. (3) ప్రమోటర్ తీర్మానము ప్రకారము తీర్పు ఇవ్వబడుతుంది. ఈ పోటీ విషయములో ఇదియే ముఖ్యమైన షరతు (4) ఎంట్రీయొక్క నిర్ణయము మా అధికారి పోటీ సొల్యూషన్‌లో పరిపోల్చి అధికంగా చూపబడును. (5) మొదటి బహుమతి. (1) అధికారి సొల్యూషనుతో సరిగముగా వున్నట్లు కనుగొనబడినదానికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి (1) పైన అడ్డముగావున్న మూడు వరుసలలో సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి (200) మా అధికారి పోల్యూషన్‌తో ఏ వరుసలోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (8) వాల్గవ బహుమతి: (100) క్రింద ప్రమోటరును సంతృప్తిపరిచిన ఎంట్రెంట్స్‌కు ఇవ్వబడును. (9) గెలుపొందిన వారికి పరదు బహుమతులు పొందుటకు పోస్టేజి, పైప్పిన్, ప్యాకింగ్, తత్సంబంధమైన ఫీజు చెల్లించవలయును. (10) 6 వ మరియు 4 వ బహుమతి గెలుపొందినవారు మాత్రమే పైన తెల్పిన అన్నులతోనూ ట్రాన్సిస్టరు అనుసరించి సరి చెల్లించాలి. మరియు మా నిబంధనలకు లోబడి వుండాలి. (11) పరిశీలన ప్రకటించిన 30 రోజులు అయిన పిమ్మట ఇతరులకు ఇవ్వబడును. (12) పరితిముల పొందినవి 4) పైపిన పోస్టేజి పాంపులు ఎంపాలి. (14) అడ్రసు ఇంగ్లీషులో లేదా హిందీలో వ్రాయాలి. (14) ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే ఎంపాలి. (15) కలరింగ్ లేక అధ్యక్షుడిగా మంచి పెన్సిళ్లలో ఉపయోగించాలి ఉండకూడదు. (16) పరితిముల ప్రకటించిన తేదీ లోపల పెన్సు ఫీజు పంపవలసి చెల్లించుటకుగాను. ఎత్తుగడ నిబంధనలను 17) వివాదాన్ని రద్దు న్యాయస్థానాలలో పరిష్కరించబడును

Shan Enterprises,
Outram line, Kingsway, Delhi—110009

తల నొప్పా?
బలీయమైన మరియు విశ్వసనీయమైన
అనాసిన్
సత్వర నివారణ కల్గిస్తుంది

"నాకు తలనొప్పి వచ్చినప్పుడు అనాసిన్ నాకు ఎంతో సహాయపడుతుంది. ఎల్లప్పుడూ అనాసిన్ దగ్గర ఉంచుకుంటాను". అని అంటున్నారు శ్రీమతి కె. వి. గణపతి. గృహిణి శ్రీమతి కె. వి. గణపతి.

బలీయమైనది: అనాసిన్‌లో ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలు లాగా ఉన్నాయి. అనాసిన్ నొప్పినుండి సత్వర నివారణ కల్గిస్తుంది.

విశ్వసనీయమైనది: శ్రీమతి కె. వి. గణపతి లాంటి లక్షలాది ప్రజలు అనాసిన్‌ని నమ్ముకున్నారు అది కాబట్టి ఇచ్చే మందుల విషయం వలె ఎంతో విశ్వసనీయమైనది.

జలుబులు మరియు స్థూల వర్షాలుగల నొప్పులకు, తలనొప్పి, దంతనొప్పి, కండరాల నొప్పులకు మరియు నంటి నొప్పికి బాగా పని చేస్తుంది.

బలీయమైన మరియు విశ్వసనీయమైన
అనాసిన్
భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి

Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

బ్రెజ్నెవ్‌కు ప్రెసిడెంట్ నిక్సన్ వర్తమానం

పశ్చిమ ఆసియా యుద్ధం స్వస్తికి రష్యా మద్దతు సంపాదించడానికి కృషి

చక్కెర పరిశ్రమ జాతీయకరణ

తగు సమయంలో నిర్ణయం గైకొనగలమని ఫక్రుద్దీన్ వివరణ

బెంగుళూరు, అక్టోబర్ 9— చక్కెర పరిశ్రమ జాతీయకరణ విషయమై అన్ని అంశాలను జాగ్రత్తగా పరిశీలించిన తరువాత తగు సమయంలో ప్రభుత్వం నిర్ణయం గైకొనగలదని కేంద్ర వ్యవసాయ కాలమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడిక్కడ చెప్పారు.

చక్కెర పరిశ్రమ జాతీయకరణ. దానికి సంబంధించిన ఇతర అంశాల కథనాలకు నియమించిన సంఘం కాలాన్ని పొడిగించిన తరువాత ప్రభుత్వం పరిశీలనలో కలదని ఆయన చెప్పారు.

సంఘటనా సాంకేతిక నిపుణుల సంఘం 19వ వార్షిక సమావేశం ప్రారంభిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

చక్కెర పరిశ్రమ జాతీయకరణపై అభిప్రాయం పరిస్థితి లేదని. దీనివల్ల మరిన్ని టెక్నాలజీ అభివృద్ధి కృషి దెబ్బతినగలదని అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ బిస్వాస్ అన్నారు.

స్వల్ప కాలిక ఎం.బి.బి.ఎస్. కోర్సు

గాంధీ మెడికల్ కాలేజీలో ప్రారంభించడానికి నిర్ణయం

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, అక్టోబర్ 9— డి. ఎం అండ్ ఎస్. డిపార్టుమెంట్ సౌకర్యాలు ఇక్కడి గాంధీ మెడికల్ కాలేజీలో 18 నెలల స్వల్పకాలిక ఎం. బి. బి. ఎస్. కోర్సును ప్రారంభించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. 50 మంది విద్యార్థులను ఈ కోర్సులో చేర్చుతుంటారు. దరిభాగ్యులను గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాలు ఎంపరచనున్నారు.

"ఇజ్రాయెల్‌దే పూర్తిబాధ్యత"

బ్రెజ్నెవ్ స్పష్టీకరణ

అష్కెల్, అక్టోబర్ 9.-పశ్చిమాసియాలో యుద్ధ ప్రజ్వలనకు ఇజ్రాయెల్ నాయకులదే పూర్తి బాధ్యత అని ఆల్జీరియా ప్రెసిడెంట్ బౌమెడియన్ సోవియట్ పార్టీ నాయకుడు బ్రెజ్నెవ్ ఎంపిన సందేశంలో పేర్కొన్నారు.

బౌమెడ్ రాయబారి గత రాత్రి బౌమెడియన్‌కు ఎంపిన సందేశం "అత్యంత ప్రధానమైనది" అని పేర్కొంటున్నారు.

పశ్చిమ ఆసియాలో యుద్ధ ప్రజ్వలనకు పూర్తి బాధ్యత ఇజ్రాయెల్‌దేనని బ్రెజ్నెవ్ తన సందేశంలో పేర్కొన్నారు.

వర్గీకృత ప్రకటనలు

అమ్మకము

3 పాత బెంజి లారీలు అమ్మకమునకు వెంటనే లభించును. సంప్రతించండి. కర్నూలు బాటిలింగ్ కంపెనీ ప్రై. లిమిటెడ్ 4/131-A ఏలూరురోడ్ రామవరప్పాడు, కృష్ణజిల్లా

ప్రకటన

కో ఆపరేటివ్ స్థిరముకింద పట్టుబడి లేకుండా 3 మాసములలో రు. 3851/-లు వరకు సంపాదించండి. వివరములకు వ్రాయండి:
N.MCS (Regd) Aza! Nagar (A J) Delhi-110051

పోలీసు పోయినది

లైసెన్సు ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు వారిచే శ్రీ వాకపల్లి నరసింహారావు డివిజనుపై వారిచేసిన నెం. 12915065 గల పాలసీ పోయినదని తెలియచేస్తుంది. ఈ ప్రకటన తేదీ నుంచి ఒక నెల రోజులలో ఎటువంటి అభ్యంతరములు రాకున్నచో పరిశీలించి పాలసీ పునరుద్ధరించబడును

(సం) ఎన్. టి. రాజు
సీనియర్ డివిజనల్ మేనేజరు.

మచిలీపట్నం.
10-10-73.

ది. 4-10-73 వ తేదీన శ్రీ కొండపనేని సీతారామయ్య

L I C డెవలప్‌మెంట్ ఆఫీసరు, తెనాలి బ్రాంచి, స్వర్గస్థులైనారని, వారి కుటుంబమును దుఃఖ సముద్రంలో పడచి అకస్మాత్తుగా చనిపోయినారు అని తెలుపుటకు చింతిల్లుచున్నాను. పెద్ద కర్మ 18-10-73 వ తేదీ మించికల పాడిలో జరుగును.

కొండపనేని సాంబశివరావు — కుమారుడు,
" శ్రీనివాసరావు — "
" పద్మజ — కూతురు

ఇట్లు, అచ్చమాంబ (భార్య).

ఆకాశవాణి

గురువారం, అక్టోబర్ 11

విజయవాడ

ఉ॥ 8.20 పేక్ సౌండుపాహెడ్ వాక్ స్వరం. మ॥ 12-05 మధుకె ఎస్. సోమసుందరం. 3.10 చిత్రరథ. గీతి నా॥ 6.10 కిందట కార్యక్రమం: సమస్యాన: పెనమలూరు మహిళామండలి. 7.15 మాణిక్య వ్రతిపాగు నిర్వహణ: ఎస్. వి. శాస్త్రి 9.15 అద్యాత్మ బి రామచంద్రరావు. అంగ్ల ప్రసంగం.

హైదరాబాద్ — ఎ

మ॥ 12 05 గానమధ: కారు. జయలక్ష్మి. 1.10 చిత్రసీమ. సా॥ 5.30 బిషల్ సుబ్బర్. సితార్. 7.15 వజ్ర నాగుర్ వా అనుభవం పరిణయం. 8.00 రసాయనిక శాస్త్ర ప్రసంగం: కె ఎస్. ఆర్. కృష్ణమోహన్ రావు. 8.15 లలితసంగీతం: ఎ వెంకట గోపాలన్ విజయలక్ష్మి శర్మ. 9.15 సంగీత దర్పణ: మనుగుంటి త్రిరామమూర్తితో పరిచయం. 9.30 రసమంజరి: కే వి శ్రీ టి. శ్రీనివాసాచారి. కె. దావురెడ్డి కథానిక: వి. సీతాదేవి. ఊహాచిత్రం: ఎరిమిళ్ల సోమేశ్వర్. 10.00 అఖిలభారత రూపక కార్యక్రమం.

హైదరాబాద్ — బి

ఉ॥ 9 00 బిషల్ సుబ్బర్ సితార్ సా॥ 5.45 చిత్రసీమ 6.10 ఆంగ్ల కార్యక్రమ. 9.00 అంకాడ్ అలీఖాన్: సితార్

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు : (ప్రాజెక్టు వింగ్)

శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు, మెకానికల్ సర్కిల్

శ్రీశైలం డాం ఈస్టు పోస్టు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

టెండరు నోటీసు

నెం DM4/ TP/7/73-74

దిగువ తెలిపిన పర్యవేక్షణలో పెటీరియర్స్ సప్లయి చేయుటకుగాను సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ మెకానికల్ సర్కిల్, శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు వారిచే శ్రీశైలం డాం ఈస్టు పోస్టు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ లోని వారి కార్యాలయమునందు 12-11-1973 తేదీ మధ్యాహ్నం 3.00 లకు వరకు తీసుకొనబడును. టెండర్లు అదే రోజు సాయంత్రం గం. 4-00 లకు, అప్పటికి హాజరు అయిన టెండరుదార్లు లేదా వారిచే అధికారయుతంగా నియమింపబడిన వారు ఎదుట సమక్షమున సూపరింటెండింగ్ ఇంజనీర్, మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు వారిచే తెరువబడును

క్ర. నెం.	వివరము	సప్లయి చేయు కాలము	ఎర్నెస్టుమనీ డిపాజిట్	సెక్యూరిటీ కోసం టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	కంట్రాక్టు యొక్క పద్ధతి
1	2	3	4	5	6
1.	Su ply of Ac ow form shuttering or similar Centring (materials) wit its acces ories o the Sri sailam Dam rear ja e concrete	అర్హత కాలి చేసిన తేదీ నుండి 30 రోజులలోపు	రు.1860/- డి డి. ద్వారా రు 1240/- బ్యాంకు గ్యారంటీ ద్వారా	రు. 10-30	డిపార్టుమెంటల్ ఎర్నెస్ట్ అండ్ వారం

టెండరు డాక్యుమెంటు ఖరీదు (ఎటువంటి ఎరిగితులలోను వాపసు ఇవ్వబడనిది.) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్టోర్సు డివిజన్, శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీశైలం డాం ఈస్టు పోస్టు కర్నూలు జిల్లా ఆంధ్రప్రదేశ్ వారి కార్యాలయమునందు నగదుగా చెల్లించి గాని లేదా పే & అకౌంట్స్ ఆఫీసర్ శ్రీశైలం ప్రాజెక్టు వారి పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీశైలం ప్రాజెక్టు బ్రాంచ్ వారంటైపై తీసుకొన్న డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించిగాని, నగదు రశీదు లేక డిమాండ్ డ్రాఫ్టు టెండరు డాక్యుమెంట్ల కొంతకు పంపుకొనే దరఖాస్తుతో పాటు జతపర్చవలయును. టెండరు డాక్యుమెంట్లు సప్లయి చేయుటకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ 24-10-73 అయినప్పటికి మరియు టెండరు డాక్యుమెంట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు శ్రీశైలం డాం ఈస్టు పోస్టు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి మందు 17-10-73 నుండి 7-11-73 వరకు ఆఫీసు పనిచేయు ఎలోజనైన ఆఫీసు పని గంటలలో పొందవచ్చును. ప్రత్యేకముగా కోరితే తప్ప టెండరు డాక్యుమెంట్లు పోస్టులో పంపబడవు.

నోటు: చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్టు), శ్రీశైలం ప్రాజెక్టు హైదరాబాద్, ఆం. ప్ర. వారితో రు. 60,000/-ల స్టాండింగ్ సెక్యూరిటీ డిపాజిట్ చేసి వుండి మరియు నిర్ణీత ఫారమ్లో టెండరు డాక్యుమెంట్లు చేసి వున్న టెండరుదార్లు రు. 1240-లకు మాత్రమే ఎర్నెస్టుమనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించుటకు అనుమతింపబడుదురు.

బి. కోటయ్య,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు.

మైళ్ళని గనుక డబ్బుతో లెక్క గడితే

ఫైర్‌స్టోన్ దృఢమైన టైర్

ఎన్నిక చేసు కునేందుకు మీరు చాలా సంతోషిస్తారు

మూడింతల దృఢమైన నిర్మాణం, చాల ఎక్కువ మైళ్ళ నడక,
అత్యంత సురక్షితం మరియు ఆధారపడ దగ్గది.
మీ సమీపమున గల ఫైర్‌స్టోన్ డీలరును నేడే చూడండి.

సిఫారసు చేయబడిన ఫైర్‌స్టోన్ ప్యాసెంజర్ కారు టైర్ చిల్లర ధరలు.

అంబాసడర్ 5.90-15 రెయిస్ వలుపు 8 పిలర్-రూ. 178.08, 5.90-15 వలుపు 6 పిలర్-రూ. 158.12 ఎలాంటో అప్పు స్పెషల్ 5.90-15 వలుపు 6 పిలర్-రూ. 173.93 ఎసియట్ 5.20-14 రెయిస్ వలుపు 6 పిలర్-రూ. 152.62 స్టాండర్డ్ 5.60-13 రెయిస్ వలుపు 6 పిలర్-రూ. 167.47; 5.20-13 రెయిస్ వలుపు 6 పిలర్-రూ. 152.77 ఫియట్ జీప్ 6.00-16 టుబులస్ 6 పిలర్-రూ. 225.00 (వేల్పులాస్ మరియు స్థానిక పన్నులు అదనం)



నేడే చూడండి!
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
పల్లెటూరిబావ
నిర్మాత: ఎ.విజయబాబురావు
దర్శకత్వం: కె.ప్రత్యగాత్మ
సంగీతం:

నేడే చూడండి
అంజలీ పిక్చర్స్ నిర్మాణం
భక్త తుకారాం
దర్శకత్వం: విమలా సూర్యారావు
సంగీతం: అదినారాయణరావు
లక్ష్మీ పిలిం

అందరూ ఏకగ్రీవంగా వన్నుకున్న చక్కని కథా చిత్రం!
అమృతా ఫిలింస్
సేరము శిక్ష
శ్రీధర్ దర్శకత్వం కె.విశ్వనాథ్
76వ రోజు!

నవసమాజంలో నవీన చైతన్యానికి నాందీగతమైన నవరసభరిత చిత్రం!
తప్పక చూడండి!
శ్రీసారథి టి.వి.ఆర్. కంబైన్స్
మైనరుబాబు
కథ: త్రిపురనేని మహారథి సంగీతం: తాతినేని ప్రకాశరావు
త్వరలో

నిత్యం ఎన్నో సమస్యలు! ఆ సమస్యలను మరిచి హాయిగా నవ్వడానికి చూడండి...
భరణి పిక్చర్స్
విచిత్ర
వెన్నెలపూరం
కథ: బాపు రమణ సంగీతం: బాబు రాజేశ్వరరావు

కొంపలు కూల్చి కొంతడబ్బు సంపాదించిన భద్రం అప్పు ఎరగా వేసి కన్నె పిడలో తాళిగట్టే యత్నం -
సమాజంలోని విలువను తెలియజెప్పే చిత్రం
కుటుంబ సమేతంగా చూడవలసిన చిత్రం
గుత్తికొండ గోపాలరావు సమర్పణలో
మోహనకృష్ణ నిర్మాణం
విరాళి
కథ: భీమమహారావు బుచ్చిబాబు
సంగీతం: సత్యం

ఈనెల 27 శుక్రవారం విడుదల!
శ్రీవెంకటరామా పిక్చర్స్ సమర్పించు కృష్ణ చిత్రం
నిజంచెబితే నమ్మరు
సంగీతం: రామచంద్ర నిర్మాత: ఉ.K.రెడ్డి దర్శకత్వం: రాజేష్
బాలయోగి కూతుర్లు లలిత

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

నెం. 5 of 1973

దిగువ తెలిపిన పర్యవేక్షణలో మార్పులు టెండరుదారులు గమనించగోర్తాము.

టెండరు షెడ్యూళ్ళు అమ్మకము తేదీ 15-10-73 నుంచి 20-10-73 వరకు జరుగును.

వీలువేసిన టెండర్లు 22-10-73 తేదీ మం॥ గం. 1-30ల వరకు తీసుకోబడును.

టెండరు అదే రోజు మధ్యాహ్నం గం. 2-00 లకు తెరువబడును.

మూసీ రాబాద్
హైదరాబాద్-20

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (H)

రేపే విడుదల! ఉదయం ఆటనా

అన్ని ముఖ్య కేంద్రములలో!

ఆంధ్ర రమాఫిలింస్

నిర్మాత: రమణాచారి

యోగితాబాలి... రాకేష్ రోషన్... బిందు-ఫరియాల్... ప్రేమనాథ్... రాజేంద్రనాథ్ ప్రేమ్ చోప్రా నటించిన

రూప్ టాంటర్ ప్రెసెంట్
నఫరత్
కథ: K.A. నారాయణ్
దర్శకత్వం: శ్యామ్ రమల్ జాన్
సంగీతం: R.D. బర్మన్

ఉబ్బసానికి మూలిక

ఉబ్బసాన్ని లగ్గించే మూలిక ఒకటి రాజస్థాన్ వాస్తవ్యులు శ్రీ కేశవ్ మోహన్ లాల్ చే (పేటెంటు) పంచిపెట్టబడుతున్నది.

ఈ మూలికను ఒక సన్యాసి శ్రీ కేశవ్ నాథ్‌కు ఇచ్చారు. 40 సం॥ రాలకు పైగా ఆయన ఉచితంగా పంచిపెట్టారు. ఆయన విశ్వాస పేరు చెప్పి ప్రభుత్వం పంచను ఇచ్చింది. ఇప్పుడు ఆయన మనుమడు ఈ కార్యధారాన్ని కొనసాగిస్తున్నాడు. అయితే భాగ్యవంతులను ఈ సత్కార్యానికి విరాళ మీయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాడు. అనేక మంది ఉబ్బసం రోగులు దీర్ఘ కాలవ్యాధి పీడితులు కూడా ఈ మూలిక మూడు మోతాదులు సేవించి ఉపశమనం పొందారు. ఈ మూలిక కోసం ఇంగ్లీషులో వ్రాయండి.

శ్రీ కేశవ మోహన్‌లాల్
5, హరలాల్‌దాస్ లేన్,
జోరాబగన్ పాడ్డు, పోస్టు
కలకత్తా-6 (ఇండియా)

"ఆంధ్ర జ్యోతి"
సచిత్ర వారపత్రిక చదవండి

"వీరు స్త్రీల, పుష్పికి మూలాలు, బుద్ధిగా మర్యాదా రూపానివి. ప్రకృతియిచ్చలేనిదమునుదిగా!"

త్రిలోక్ మూవీస్
మాయదారి మల్లిగాడు
శ్రీకృష్ణ దర్శకత్వం
ఆదుర్తి సుబ్బారావు
నిర్మాత: ఆదుర్తి లక్ష్మీనారాయణ
సంగీతం: ఎం.ఎస్. విశ్వనాథన్

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి "తొత్త-మనవడు" తప్పుల పోటీఫలితాలు

ప్రొడక్షన్‌వారి విధి ప్రకారం ఈ దిగువ 7 తప్పులలో 3 తప్పులు మాత్రమే రాయగలిగిన శ్రీ యస్. యస్. ప్రకాశరావు, వాలకొల్లుగారికి అర్థ వెయ్యిన్నూట-పదహార్లు మద్రాసులో జరిగిన రజతోత్సవానికి పిలిపించి పూలమాలతో సత్కరించి బహుకరించడం జరిగింది.

రెండు తప్పులు మాత్రమే రాసినవారికిని, ఒక తప్పు రాసిన వారికిని బహుమతి మొత్తాన్ని తప్పుల సమపరించి ఈ దిగువ చిరునామాలకు పంపడం జరుగుతుంది.

రెండు తప్పులు: శ్రీ కె. ఏ. పద్మనాభ బళ్ళారి-583102

ఒక తప్పు: శ్రీ కె. రామమోహనరావు గణపవరం. శ్రీ పి. సూర్యనారాయణ కావలిపురం. శ్రీ కె.పి.బి. ఆనంద్. పాలకొండ. శ్రీ కె. సూర్యనారాయణ, అరిమిపాలెం గ్రామం. శ్రీ పి. దాలిబాబ్మరాజు. ఇరగవరం. శ్రీ పి.వి. మోహనరావు పత్తెనపల్లి. శ్రీ ఎ.జి.ఎస్. రాజు. గుంటూరు. శ్రీ ఎమారి చలపతిరావు, మద్రాసు.29. శ్రీమతి వై. లక్ష్మి. సూర్యాపూరి శ్రీ జి. నాగిరెడ్డి ప్రొద్దుటూరు. శ్రీ జి. కృష్ణకుమార్, రాజమండ్రి. శ్రీ నారెడ్డి నాగిరెడ్డి. పుట్టపర్తి. శ్రీ అంబటి నరసింహారావు. మంగళగిరి. శ్రీ పి. నాగిరెడ్డి విజయవాడ.

ఈ పోటీలో పాల్గొన్న అభిమానులందరకు ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి కృతజ్ఞతాభివందనము.

జీవితం సాహసోపేతం కావచ్చు

క్లిక్ చేసి కలకాలం ఉంచగలరు

నమ్మకంగా పనిచేసే క్లిక్ !!! ఎప్పుడూ దగ్గర ఉంచండి. జీవితంలో అమూల్యమై, అంతరించిపోయే మధుర క్షణాలను కంఠాలం, మీరు గుర్తుంచుకునేలట్లు సర్దిగా వాటిని నిలుపుకోండి.

అగ్ఫా క్లిక్ 'గురిపెట్టి నొక్కు' కెమెరా, ఆచరణ యోగ్యం. దీర్ఘకాల. వాతావరణ శోధిక మరియు పొదుపుగా పనిచేయుటకు తగినది.

- 12 పెద్ద (6 x 6 సెం.మీ.) ఫొటోలు ప్రతి 120 ఫిల్మ్ రోల్ పైనా వస్తాయి.
- ఒక ప్రత్యేకమైన ఎవర్-రడి షెడర్ పెట్టి, ఫోర్ట్రెయిట్ లెన్స్, మరియు ఫ్లాష్‌గన్ అదనపు ధరలో లభిస్తాయి.

నుస్పష్టమైన ప్రింట్లు మరియు ఎన్‌లార్జిమెంటుల కోసం అగ్ఫా-గెవార్ట్ ఫొటో పేపరునే వాడాలని ఆశగండి.

అగ్ఫా-గెవార్ట్ అతీక్ష్ణ చిత్రయంత్రాలు అందరివద్ద దొరుకుతాయి.)

అగ్ఫా-గెవార్ట్, ఎ.జి., లివెర్కుసెన్ వారి సహకారంతో,
ది న్యూ ఇండియా అంతస్టీస్ లి.,చే తయారుచేయబడినది.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
అగ్ఫా-గెవార్ట్ ఇండియా లిమిటెడ్
బొంబాయి, న్యూఢిల్లీ • కలకత్తా • మద్రాసు

® హెడ్‌క్వార్టర్ వస్తువుల ఉత్పత్తి కారణాలకై అగ్ఫా-గెవార్ట్, అజిఆర్ట్/లివెర్కుసెన్ యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్

దర రూ. 56.25 (ఎక్సైజు సుంకంతో పాటు, మిగతా పన్నులు అదనం)

అగ్ఫా క్లిక్—ధారాళతకు అత్యంత ఆదరణగల కెమెరా

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd; Vijayawada-10
Editor : Narla Venkateswara Rao